ఈనాటి
# తెలుగోడు
PRGI-NO-APTEL/25/A2739
EENAATI TELUGODU... Telugu Daily
https://www.eenaatitelugodu.com
సంపుటి-1 | సంచిక - 99 | బుధవారం 7 జనవరి 2026 | పేజీలు - 8 వెల - రూ.. 5
Published From - Vijayawada, Anantapur, Sri Satyasai, Kurnool, Nandyala, Kadapa, Annamayya, Srikakulam, Nellore, chittoor, Tirupati






# సక్సెస్‌లోని కిక్కే..వేరు

- గత ప్రభుత్వ పాలనలో పోయిన బ్రాండ్ మళ్లీ వచ్చింది..
- ప్రజలపై విద్యుత్ చార్జీల పడకుండా చేయడం చాలా సంతోషం...
- సక్సెస్‌లో వచ్చే కిక్ కోసం శ్రమిద్దాం..
- 14వ ఎస్ఐపీబీ సమావేశంలో సీఎం..

**అమరావతి (తెలుగోడు), జనవరి 6 :**

రాష్ట్ర సచివాలయంలో సీఎం చంద్రబాబు అధ్యక్షతన 14వ ఎస్ఐపీబీ సమావేశం మంగళవారం జరిగింది. ఈ భేటీలో పలు ప్రాజెక్టులకు ఆమోదం తెలిపారు. రాష్ట్ర స్థాయి పెట్టుబడుల ప్రోత్సాహక బోర్డు. గత 13 సమావేశాల్లో రూ.8.55 లక్షల కోట్ల పెట్టుబడులకు, 8.23 లక్షల ఉద్యోగ అవకాశాలకు ఎస్ఐపీబీ ఆమోదం తెలిపారు. ఈ సందర్భంగా సీఎం మంత్రులను అభినందించారు. 2025 ఏడాదిలో పెట్టుబడులు అద్భుతంగా వచ్చాయని అదే ఉత్సాహంతో 2026లో పనిచేయాలని సూచించారు. ఏపీ సచివాలయంలో జరిగిన 14వ ఎస్ఐపీబీ సమావేశానికి మంత్రులు నారా లోకేష్, అచ్చెన్నాయుడు, పయ్యావుల కేశవ్, గొట్టిపాటి రవి, అనగాని సత్యప్రసాద్, నారాయణ, టీజీ భరత్, కందుల దుర్గేష్, బీసీ జనార్ధన్ రెడ్డి, వాసంశెట్టి సుభాష్, సీఎస్ విజయానంద్, వివిధ శాఖల ఉన్నతాధికారులు. హాజరయ్యారు.ఈ సందర్భంగా సీఎం చంద్రబాబు మాట్లాడుతూ... 2025లో రాష్ట్రం కోసం అందరూ అద్భుతంగా పని చేశారన్నారు. గత ప్రభుత్వ పాలనలో పోయిన బ్రాండ్ తిరిగి వచ్చిందన్నారు. రాష్ట్రానికి పెద్ద ఎత్తున పెట్టుబడులు రావడం విశేషం అన్నారు. భారీ పరిశ్రమలు ఏపీలో పెట్టుబడులు పెట్టేందుకు ముందుకు రావడం గర్వంగా వుందన్నారు. టాటా, జిందాల్, బిర్లా, అదానీ, రిలయెన్స్, టీసీఎస్, కాగ్నిజెంట్ వంటి ప్రముఖ సంస్థలు ఏపీలో పెట్టుబడులు పెట్టాయన్నారు. ఏ చిన్న పొరపాటు తావివ్వకుండా మంత్రులు, అధికారులు బాధ్యత తీసుకోవాలని సూచించారు. 2025లో అంతా కలిసి టీమ్ వర్క్ చేసినందువల్ల మంచి ఫలితాలు వచ్చాయని అని కితాబిచ్చారు. విద్యుత్ రంగంలో అద్భుతంగా పనిచేశామని సీఎం చంద్రబాబు స్పష్టం చేశారు. 13 (మిగతా 2లో)

# ఢిల్లీకి సిఎం

## అమిత్‌షాతో భేటీ కానున్న చంద్రబాబు



**అమరావతి (తెలుగోడు), జనవరి 6 :**

ముఖ్యమంత్రి చంద్రబాబు ఢిల్లీ వెళ్లనున్నారు. నేడు (బుధవారం) సీఎం ఢిల్లీ పర్యటన ఖరారు అయింది. కేంద్ర హెూం మంత్రి అమిత్ షా తో చంద్రబాబు భేటీ కానున్నారు. ఈ నెల 31వ తేదీ నుంచి పార్లమెంట్ బడ్జెట్ సమావేశాలు ప్రారంభం కానున్నాయి. ఫిబ్రవరి 1న అదివారం 2026-27 వార్షిక బడ్జెట్ ను ప్రవేశ పెట్టనున్నారు. ఇదే సమయంలో కీలక బిల్లులను సభలో ప్రవేశ పెట్టేందుకు కేంద్రం సిద్ధమైంది. ఈ క్రమంలో అమిత్ షా తో చంద్రబాబు భేటీలో అమరావతికి చట్టబద్ధత పైన తుది నిర్ణయం జరిగే అవకాశం ఉంది.సీఎం చంద్రబాబు ఢిల్లీ వెళ్లనున్నారు. కేంద్ర హెూం మంత్రి అమిత్ షా తో భేటీ కానున్నట్లు తెలుస్తోంది. బడ్జెట్ సమావేశాల ప్రారంభం వేళ.. 2026-27 బడ్జెట్ పైన కేంద్రం కసరత్తు చేస్తోంది. ఈ సమయంలో ఏపీకి కేంద్రం నుంచి మద్దతు కోరుతూ ఇప్పటికే చంద్రబాబు గత ఢిల్లీ పర్యటనలో కేంద్ర మంత్రులకు వినతులు ఇచ్చారు. ఈ భేటీలో ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ తోనూ సమావేశం అయ్యారు. ఏపీకి కేంద్రం అమలు చేస్తున్న ప్రాయోజిత పథకాల్లో ప్రాధాన్యత పెరిగేలా (మిగతా 2లో)

## చంద్రబాబునాయుడే

# సీమ అసలు ద్రోహి




- అల్మట్టిని ఆపకుండా తాత్సారం చేసారు..
- పోతిరెడ్డిపాడును అడ్డుకున్న ఘనత ఆయనదే..
- సీమకు మరణశాసనం రాసిందే చంద్రబాబు..
- క్యూసెక్కులు, టీఎంసీలకు తేడా తెలీని మంత్రి నిమ్మల
- వైకాపా నేత గడికోట శ్రీకాంత్ రెడ్డి విమర్శలు

**అమరావతి (తెలుగోడు), జనవరి 6 :**

రెండు తెలుగు రాష్ట్రాల మధ్య మరోసారి జల వివాదంపై ఆరోపణలు, విమర్శల పర్వం కొనసాగుతోంది.. గత ప్రభుత్వ అసమర్థత వల్లే ఈ పరిస్థితి వచ్చిందని ప్రస్తుత ప్రభుత్వాలు చెబుతుండగా వైసీపీ సీనియర్ నేత ఈ వ్యవహారంపై హాట్ కామెంట్లు చేశారు. తెలంగాణ అసెంబ్లీలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుచేసిన మోసం బహిర్గతం అయ్యిందని వైకాపా నేత గడికోట శ్రీకాంత్ రెడ్డి దుయ్యబట్టారు.. ప్రాజెక్టుల విషయంలో క్యూసెక్కులు, టీఎంసీలకు మధ్య కనీస తేడా సైతం తెలియని వ్యక్తి మంత్రి నిమ్మల రామనాయుడని గడికోట శ్రీకాంత్ రెడ్డి అన్నారు. అలాంటి వ్యక్తికి రాయలసీమ ఎత్తిపోతల పథకం విలువ ఏలా తెలుస్తుందని ప్రశ్నించారు. మంగళవారం మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. రాయలసీమ లిఫ్టుతో ఎన్ని జీవితాలు ముడిపడి ఉన్నాయన్న విషయం మంత్రికి ఏం తెలుసని ప్రశ్నించారు. రాయలసీమను ఎడారిగా (మిగతా 2లో)

# బాబు చీకటి ఒప్పందం

## రాయలసీమ ఎత్తిపోతలను పరిశీలించిన వైసీపీ నేతలు



**నంద్యాల (తెలుగోడు), జనవరి 6 :**

రాయలసీమ ఎత్తిపోతల ప్రాజెక్ట్‌ను వైఎస్సార్‌సీపీ నేతలు సందర్శించారు. మాజీ మంత్రి శైలజా నాథ్, మాజీ ఎమ్మెల్యేలు కాటసాని రాంభూపాల్ రెడ్డి, శిల్పా చక్రపాణి రెడ్డి, శిల్పా రవి చంద్రకిషోర్ రెడ్డి, ఎమ్మెల్సీలు రామసుబ్బారెడ్డి, కల్పలతరెడ్డి, శివరామిరెడ్డి, జిల్లా అధ్యక్షుడు ఎస్వీ మోహన్‌రెడ్డి, సమన్వయ కర్త దారా సుధీర్ పరిశీలించారు. రాయలసీమ ద్రోహి చంద్రబాబు అంటూ వైఎస్సార్‌సీపీ నేతలు మండిపడ్డారు. నంద్యాల జిల్లా వైఎస్సార్‌సీపీ అధ్యక్షుడు కాటసాని రాంభూపాల్‌రెడ్డి మాట్లాడుతూ.. రాయలసీమలోని ఉమ్మడి నాలుగు జిల్లాలను సస్యశ్యామలం చేయాలనేది వైఎస్ జగన్ కల.. 2020లో రాయలసీమ ఎత్తిపోతలకు వైఎస్ జగన్ శ్రీకారం చుట్టారన్నారు. రూ.3,207 కోట్ల వ్యయంతో వైఎస్ జగన్ రాయలసీమ ప్రాజెక్టును చేపట్టారు. చీకటి ఒప్పందం చేసుకునే చంద్రబాబు రాయలసీమ ప్రాజెక్టును వదిలేశారని ఆగ్రహం వ్యక్తం చేశారు.

# జగన్ మొసలి కన్నీరు

- సీమ ప్రాజెక్టులు అంటే ఎన్టీఆర్, చంద్రబాబు..
- గత ఐదేళ్లలో రాష్ట్రానికి ఏంచేశారు..
- శ్రీకృష్ణదేవరాయల కాలంలో లాగా నేడు రిజర్వాయర్లలో జలకళ..
- మంత్రి నిమ్మల రామానాయుడు ...




**అమరావతి (తెలుగోడు), జనవరి 6 :**

రాయలసీమపై జగన్, వైసీపీ మొసలి కన్నీరు కారుస్తున్నారని మాజీ సీఎం జగన్ మోహన్ రెడ్డిపై మంత్రి నిమ్మల రామానాయుడు తీవ్ర స్థాయిలో విరుచుకుపడ్డారు. రాయలసీమలో ఏ ప్రాజెక్టు, రిజర్వాయర్ పేరు చెప్పినా గుర్తుకువచ్చేది ఎన్టీఆర్, చంద్రబాబులే అని మంత్రి నిమ్మల స్పష్టం చేశారు. మంగళవారం నాడు మీడియాతో మాట్లాడుతూ.. ఐదేళ్లలో రాయలసీమకు ఏం చేశావని అక్కడి ప్రజలే జగన్‌ను అడుగుతున్నారన్నారు. రాయలసీమలో ఉన్న ప్రాజెక్టులు అన్నీ తెలుగుదేశం పార్టీ హయాంలోనే ప్రారంభమయ్యాయని తెలిపారు. ఐదు సంవత్సరాల పాలనలో సినిమా సెట్టింగులు వేసి ఉత్తుత్తి ప్రాజెక్టులు ప్రారంభించారంటూ్ ÷ర్ అయ్యారు. రెండు రోజులు నుంచి వైసీపీ కరపత్రికలో అబద్దాలు, అసత్యాలు ప్రచారం చేస్తున్నారని మండిపడ్డారు. రాయలసీమ ప్రజలు మరింత ఆలోచనాపరులని, దిట్టలని... జగన్ అబద్దాలను వారు నమ్మరన్నారు. రాయలసీమకోసం ఎన్టీఆర్ దూరదృష్టితో వ్యవహరించారని గుర్తుచేశారు. రాయలసీమ కరవుకు సాగునీరే శాశ్వత పరిష్కారమని ఎన్టీఆర్ వాటిని ప్రారంభించారని.. చంద్రబాబు వాటిని కొనసాగించారన్నారు. ఒక (మిగతా 2లో)

# కూటమి అరాచకం

- పిన్నెల్లి సోదరులను అక్రమంగా జైల్లో పెట్టారు..
- పసుపు చొక్కా వేసుకుంటున్న పోలీసులు..
- అధికారంలోకి వచ్చాక వారికి గుణపాఠం తప్పదు..
- సిఎం చంద్రబాబుపై విమర్శలు గుప్పించిన రోజా...



**అమరావతి (తెలుగోడు), జనవరి 6 :**

రాష్ట్రంలో అరాచక పాలన కొనసాగిస్తున్నారని మాజీ మంత్రి ఆర్కే రోజా ఏపీ సీఎం చంద్రబాబు నాయుడిపై షాకింగ్ కామెంట్స్ చేశారు. జైలులో ఉన్న వైసీపీ నేతలు పిన్నెల్లి సోదరులను, అన్నాబత్తిన శివకుమార్, అంబటి మురళి తదితరులను పరామర్శించిన అనంతరం రోజా మీడియాతో మాట్లాడారు. పిన్నెల్లి సోదరులను అక్రమంగా జైల్లో పెట్టారని ఆమె విమర్శించారు. టీడీపీ వ్యక్తులు తమలో తామే చంపుకున్నారని ఎస్పీ చెప్పారని రోజా గుర్తు చేశారు, మళ్ళీ అక్రమకేసులతో వైసీపీ నాయకులను జైలు పాలు చేస్తున్నారని రోజా మండిపడ్డారు. పోలీసులు ఖాకీ చొక్కాను, పసుపు చొక్కాగా మార్చేస్తున్నారని, టీడీపీ చెప్పిందే చేస్తున్నారని రోజా మండిపడ్డారు.వైసీపీ హయాంలో తప్పుడు కేసులు పెట్టలేదని, ఎవరినీ వేధింపులకు గురి చేయలేదని పేర్కొన్న రోజా, అధికారంలోకి మళ్ళీ వచ్చి తగిన గుణపాఠం చెప్తామని ప్రస్తుతం టీడీపీకి తొత్తులుగా వ్యవహరిస్తున్న కొందరు అధికారులకు హెచ్చరికలు జారీ చేశారు. పోలీసులుకొందరు నేతలకు తొత్తులుగా మారారని ధ్వజమెత్తారు. రాష్ట్రంలో గంజాయి పెరిగిపోయిందన్నారు. మహిళలపై దాడులు, హత్యారాజకీయాలు పెరిగాయని రోజా (మిగతా 2లో)

# రాయలసీమ లిఫ్ట్‌ను ఆపింది ఎన్‌జిటి

## 299 టిఎంసిలకు సంతకం చేసింది కెసిఆర్

## జలశక్తి శాఖ మాజీ సలహాదారు వెదిరె శ్రీరాం

**హైదరాబాద్ (తెలుగోడు), జనవరి 6 :**

90 శాతం పూర్తయిన రాయలసీమ లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టును ఎవరూ ఆపలేదని, నేషనల్ గ్రీన్ ట్రైబ్యున్(ఎన్జీటీ) ఆపిందని జలశక్తి శాఖ మాజీ సలహాదారు వెదిరె శ్రీరాం అన్నారు. హైదరాబాద్‌లోని భాజపా రాష్ట్ర కార్యాలయంలో కృష్ణా-గోదావరి నదీ జలాల కేటాయింపులపై వెదిరే శ్రీరామ్ పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ఇచ్చారు.2014 నుంచి 2024 వరకు తెలంగాణ లిఫ్ట్ చేసిన నీటి కన్నా ఆంధ్రప్రదేశ్ ఎక్కువ నీటిని తరలించింది. పాలమూరు-రంగారెడ్డి ప్రాజెక్టుకి హైడ్రాలిక్ క్లియరెన్స్, ఎన్విరాన్‌మెంటల్ క్లియరెన్స్ లేవు. ఈ ప్రాజెక్టు డీపీఆర్‌ను.. బీఆర్ఎస్ అధికారంలో ఉన్నప్పుడు, ఆ తర్వాత కాంగ్రెస్



అధికారంలోకి వచ్చాక కూడా కేంద్ర ప్రభుత్వం వెనక్కి పంపింది. సరైన వివరాలు ఇవ్వకపోవడంతో కేంద్రం తిప్పి పంపింది. ఇవ్వాల్సిన.. లీగల్, టెక్నికల్ డేటా ఇస్తే 45 టీఎంసీల నీటి వినియోగానికి అనుమతి వస్తుంది. మిగతా 45 టీఎంసీల (మిగతా 2లో)

# తమిళనాడులో టివీకె వైపు కాంగ్రెస్ చూపు

- తమిళనాడులో మారనున్న రాజకీయ సమీకరణాలు...
- డిఎంకెతో కాంగ్రెస్‌కు పరిమిత అవకాశాలే..
- కొత్త రాజకీయ శక్తితో చేతులు కలిపితే కాంగ్రెస్‌కు లాభం..
- డిఎంకె కూటమిలో కాంగ్రెస్‌కు 30-40 సీట్లే..
- విజయ్‌తో కలిస్తే 70- 80 సీట్లు..
- టివీకెతో కలిస్తే బలహీనపడ్డ కాంగ్రెస్‌కు కొత్త ఊపు..
- విజయ్‌కున్న ప్రజాదరణ, కాంగ్రెస్ ప్రచారానికి బలం..
- డీఎంకెతోనే విజయావకాశాలు అధికమంటున్న సీనియర్‌లు..

**చెన్నై (తెలుగోడు), జనవరి 6 :**

తమిళనాడు రాజకీయాల్లో రోజు రోజుకీ రాజకీయ సమీకరణాలు మారనున్నాయి? నటుడు-రాజకీయ నాయకుడు విజయ్ నేతృత్వంలోని తమిళగ వెట్రి కజగం తో చేతులు కలపాలా అన్న దిశగా తమిళనాడు కాంగ్రెస్ తీవ్రంగా ఆలోచిస్తున్నట్లు పార్టీ వర్గాలు వెల్లడిస్తున్నాయి. ఈ ప్రతిపాదన రాష్ట్ర రాజకీయ సమీకరణాలను పూర్తిగా మార్చే అవకాశం ఉందని రాజకీయ విశ్లేషకులు భావిస్తున్నారు.తమిళనాడులో డీఎంకే నేతృత్వంలోని కూటమిలో కొనసాగుతున్న కాంగ్రెస్‌కు పరిమిత అవకాశాలే లభిస్తున్నాయని అసంతృప్తి పెరుగుతోంది. ఈ నేపథ్యంలో, విజయ్ పార్టీతో కొత్త కూటమి ఏర్పాటు చేయాలని కొందరు రాష్ట్ర కాంగ్రెస్ నేతలు ఢిల్లీ నాయకత్వంపై ఒత్తిడి తెస్తున్నారని సమాచారం. ఈ అంశంపై రాహుల్ గాంధీకి కూడా ప్రతిపాదనలు చేరుతున్నట్లు తెలుస్తోంది. నటుడు విజయ్ స్థాపించిన తమిళగ వెట్రి కజగం త్వరలోనే తమిళనాడు, కేరళ, పుదుచ్చేరి కేంద్రపాలిత ప్రాంతాల్లో ఎన్నికల బరిలో దిగే ప్రణాళికతో ఉందని రాజకీయ వర్గాలు చెబుతున్నాయి. ఇదే సమయంలో, ఈ కొత్త రాజకీయ శక్తితో చేతులు కలపడం కాంగ్రెస్‌కు వ్యూహాత్మకంగా లాభదాయకమవుతుందని కొందరు నేతలు అభిప్రాయపడుతున్నారు.తమిళనాడు రాష్ట్ర కాంగ్రెస్ కార్యాలయం సత్యమూర్తి భవన్ ఇప్పుడు కార్యకర్తల ఫోన్ కాల్స్‌తో హెూరెత్తిపోతోంది.ఒకవేళ డీఎంకే కూటమిలో ఉంటే తమకు వచ్చేది కేవలం 20-30 సీట్లు మాత్రమే అని.. అదే విజయ్‌తో కలిస్తే కాంగ్రెస్‌కు కనీసం 70 నుంచి 80 సీట్లు వచ్చే అవకాశం ఉందని కిందిస్థాయి కార్యకర్తలు హైకమాండ్‌కు మొరపెట్టుకుంటున్నారు. అంతేకాదు,టీవీకేతో కలిస్తే అధికారంలో వాటా (మిగతా 2లో)



# సక్సెస్‌లోని కిక్కే వేరు



(మొదటి పేజి (తరువాయి)

పైసలు విద్యుత్ ఛార్జీలు తగ్గించామని, ఫలితంగా రూ. 4500 కోట్ల ట్రూఅప్ ఛార్జీల భారాన్ని ప్రజలపై వేయకుండా ప్రభుత్వమే భరించాలని నిర్ణయించామని తెలిపారు. విద్యుత్ కొనుగోళ్ల ధరలను కూడా తగ్గించేలా ప్రణాళికలు రూపొందిస్తున్నామన్నారు. 2029 నాటికి విద్యుత్ కొనుగోలు ధరను రూ. 3.70కు తగ్గించాలని లక్ష్యంగా పెట్టుకున్నామని వివరించారు. ప్రజలపై విద్యుత్ ఛార్జీల భారం పడకుండా చూడడం తనకు చాలా సంతోషాన్ని ఇచ్చిందని సిఎం పేర్కొన్నారు. విద్యుత్ రంగంలో మనం చేసిన కృషి వల్లే డేటా సెంటర్లు వచ్చాయని పునరుద్ఘాటించారు. విద్యుత్ రంగంతోపాటు వివిధ రంగాల్లో పెట్టుబడులు బాగా వచ్చాయని సీఎం చంద్రబాబు తెలిపారు. దావోస్ సదస్సుకు వెళ్లాం, ఏపీ బ్రాండ్ ప్రమోట్ చేయగలిగాం, విదేశీ కంపెనీలను ఆకర్షించగలిగామన్నారు. గూగుల్ సెంటర్ ఏపీకి తీసుకురావడానికి లోకేష్ కృషి చేశారని కొనియాడారు. సక్సెస్ ఇచ్చే కిక్ అద్భుతంగా ఉంటుందని, ఆ కిక్ కోసం అందరూ పని చేయాలి కోరారు. స్పీడ్ ఆఫ్ డెలివరింగ్ గవర్నెన్సులో ఫలితాలు రావాలనే లక్ష్యంతో పని చేయాలని మంత్రులను సూచించారు.

# జగన్ మొసలి కన్నీరు



(మొదటి పేజి (తరువాయి)

సీజన్‌కు నీటిని ఉపయోగించుకున్నాక కూడా ప్రాజెక్టులలో 86 శాతం నీరు నిల్వ ఉందని తెలిపారు. 79 శాతం రాయలసీమలో నీటినిల్వ రెండవ క్రాంప్ కోసం నిల్వ ఉందన్నారు. శ్రీకృష్ణదేవరాయల కాలంలో రిజర్వాయర్లు కళకళలాడేవని.. నేడు చంద్రబాబు పాలనలో కూడా అలానే ఉన్నాయని చెప్పారు. రాయలసీమ బిడ్డ అని చెప్పుకునే జగన్ రెడ్డి హంద్రీనీవాకు చెందిన 3500 క్యూసెక్కుల నీటిని ఎందుకు పంపింగ్ చేయలేదని ప్రశ్నించారు. కూటమి అధికారంలోకి రాగానే మడకశిరకు కృష్ణా నీటిని తీసుకువెళ్ళామని నిమ్మల రామానాయుడు చెప్పారు. 2019 - 24లో ఐదేళ్లలో రూ.514 కోట్లు మాత్రమే ఖర్చు చేశారని మంత్రి తెలిపారు. తాము అధికారంలోకి వచ్చిన ఏడాదిన్నరలో రూ.3140 కోట్లు ఖర్చు చేశామని వెల్లడించారు. రాయలసీమ ప్రాజెక్టులు ఐదేళ్లలో నిర్లక్ష్యం చేశారని విమర్శించారు. ఫించా ప్రాజెక్టు తెగిపోయి దాని ప్రభావం అన్నమయ్య ప్రాజెక్టుపై పడుతుందని చెప్పినా జగన్ పట్టించుకోలేదని మండిపడ్డారు. వైసీపీ నేతల ఇసుక దోపిడీ కోసం ఫించా నుంచి వచ్చిన నీటితో అన్నమయ్య ప్రాజెక్టు కొట్టుకుపోయిందని వ్యాఖ్యలు చేశారు. అప్పుడు రాయలసీమకు వెళ్లి ఎవ్వరినైనా పరామర్శించారా అంటూ నిలదీశారు. నాడు చంద్రబాబు ఊరూవాడా తిరిగి బాధితులకు భరోసా, ధైర్యం ఇచ్చారన్నారు. అలగనూరు బ్యాలెన్సింగ్ రిజర్వాయర్ క్రుంగిపోయిందని అధికారులు చెబితే ఎందుకు పట్టించుకోలేదని జగన్‌ను నిలదీశారు. ఘోరకల్లు రిజర్వాయర్‌లో నీటిని నింపితేనే మిగిలిన ప్రాజెక్టులు నిండుతాయని.. అయినా ఆ ప్రాజెక్టుకు ఒక్క రూపాయి కూడా జగన్ ఇవ్వలేదని... అలాంటిది జగన్ ఎలా రాయలసీమ గురించి మాట్లాడుతారని మంత్రి ఆగ్రహం వ్యక్తం చేశారు. అవుకు రిజర్వాయర్ బండ్ కూలిపోతే తాము వెంటనే బాగుచేశామని మంత్రి అన్నారు. రాయలసీమ ప్రాజెక్టుల భద్రత విషయంలో తుంగభద్ర ప్రాజెక్టు గేట్‌లు కొట్టుకుపోతే అక్కడికి కన్నమనాయుడును పంపారని గుర్తుచేశారు. చరిత్రలో ఎన్నడూ లేని విధంగా నీరు ఉండగానే స్టాప్ లాక్ గేట్‌ను ఐదు రోజుల్లో ఏర్పాటు చేశామని తెలిపారు. శ్రీశైలం ప్రాజెక్టు ఎ÷-లాంజ్ పూల్‌కు ప్రమాదమని చెబితే ఎందుకు జగన్ మరమ్మత్తులు చేయలేదని ప్రశ్నించారు. కూటమి వచ్చాక దానికి రూ.203 కోట్లు విడుదల చేశామని మంత్రి నిమ్మల రామానాయుడు పేర్కొన్నారు.

# టీవీకె వైపు కాంగ్రెస్ చూపు

(మొదటి పేజి (తరువాయి)

దక్కుతుందని, అవసరమైతే డిప్యూటీ సీఎం పదవి కూడా వచ్చే ఛాన్స్ ఉందని వారు ఆశ పడుతున్నారు.ఇటీవల బలహీనపడిన పార్టీ శక్తిని మళ్లీ చైతన్యవంతం చేస్తుందని భావిస్తున్నారు.ఈ ఒత్తిడి కాంగ్రెస్ హైకమాండ్‌ను ఆలోచనలో పడేసిందని తెలుస్తోంది. కేరళ, పుదుచ్చేరిలోనూ ప్రభావం? విజయ్‌తో కూటమి ప్రభావం తమిళనాడుకే పరిమితం కాదని వ్యూహకర్తలు చెబుతున్నారు.కేరళలో బీజేపీ పట్టు పెంచుకుంటున్న వేళ,అక్కడ కాంగ్రెస్ తన సంప్రదాయ ఓటు బ్యాంకును కాపాడుకోవడానికి ఈ కూటమి ఉపయుక్తమవుతుందని అంచనా. విజయ్‌కు ఉన్న ప్రజాదరణ, కాంగ్రెస్ ప్రచారానికి మానసికంగా, రాజకీయంగా బలమిస్తుందని విశ్లేషకుల అభిప్రాయపడుతున్నారు. విజయ్‌కు తమిళనాడుతో పాటు కేరళలో కూడా భారీ ఫ్యాన్ బేస్ ఉంది.అక్కడ బీజేపీ బలపడుతున్న తరుణంలో,విజయ్ మద్దతు కాంగ్రెస్‌కు అదనపు బలాన్ని ఇస్తుందని రాహుల్ గాంధీ బృందం భావిస్తోంది.ఈ కూటమి పుదుచ్చేరిలో కూడా అధికారంలోకి రావడానికి మార్గం సుగమం చేస్తుందని అంచనా వేస్తున్నారు.అయితే, సీనియర్ నేతలు మల్లికార్జున ఖర్గే, పీ. చిదంబరం, సెల్వ పెరుంతగై వంటి వారు మాత్రం డీఎంకేతోనే కొనసాగాలని భావిస్తున్నారు. డీఎంకే కూటమిలో ఉంటే గెలుపు అవకాశాలు ఎక్కువగా ఉంటాయనేది వారి వాదన. కానీ, ‹ప్రభుత్వంలో భాగస్వామ్యం లేనప్పుడు ఎంఎల్‌ఏలుగా ఉండి ఏం లాభం?‹ అని మరో వర్గం నేతలు ప్రశ్నిస్తున్నారు.డీఎంకే కూటమిలో అధికార భాగస్వామ్యం లేని పరిస్థితి కాంగ్రెస్‌కు దీర్ఘకాలంలో నష్టమేనని వారు భావిస్తున్నారు.కూటములు శాశ్వతం కావని, అవసరమైతే 2026 అసెంబ్లీ ఎన్నికల తర్వాత లేదా 2029 లోక్‌సభ ఎన్నికలకు ముందు డీఎంకే-కాంగ్రెస్ మళ్లీ కలిసి వచ్చే అవకాశమూ ఉందని వారు అంటున్నారు. ప్రస్తుతం తీసుకునే నిర్ణయం భవిష్యత్ రాజకీయ వ్యూహాన్ని నిర్ణయించనుందన్నది వారి అభిప్రాయం. విజయ్ - రాహుల్ స్నేహం: టీవీకే ప్రతినిధులు కాంగ్రెస్‌ను ‹సహజ మిత్రుడు‹అని సంబోధించడం విశేషం. రాహుల్ గాంధీ, విజయ్ మధ్య ఉన్న వ్యక్తిగత స్నేహం ఈ పొత్తుకు పునాది కావచ్చని సమాచారం. ఇప్పటికే రాహుల్ సన్నిహితుడు ప్రవీణ్ చక్రవర్తి, విజయ్‌ను కలవడం ఈ వార్తలకు మరింత బలాన్ని చేకూర్చింది. ఈ మొత్తం వ్యవహారంపై అంతిమ నిర్ణయం కాంగ్రెస్ హైకమాండ్‌దే.కార్యకర్తల భావోద్వేగాలు,ప్రాంతీయ వ్యూహాలు,దక్షణాది రాష్ట్రాల్లో పార్టీ భవిష్యత్తు రాజకీయ లెక్కలు అన్నింటినీ పరిగణలోకి తీసుకొని రాహుల్ గాంధీ, సోనియా గాంధీతో చర్చించి తుది నిర్ణయం తీసుకునే అవకాశం ఉందని పార్టీ వర్గాలు చెబుతున్నాయి.ఒకవేళ కాంగ్రెస్ గనుక డీఎంకేకు హ్యాండ్ ఇచ్చి విజయ్ చేయి అందుకుంటే, 2026 ఎన్నికలు తమిళనాడు చరిత్రలోనే అత్యంత ఉత్కంఠభరితమైనవిగా మారుతాయి అని చెప్పడంలో సందేహం లేదు.



# సీమ అసలు ద్రోహి

(మొదటి పేజి (తరువాయి)

మార్చబోతే దివంగత నేత మాజీ ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖరరెడ్డి పోతిరెడ్డిపాడు హెడ్‌రెగ్యులేటర్ తెచ్చి ఊపిరి పోశారన్నారు. అప్పట్లోనే ముఖ్యమంత్రి చంద్రబాబు పోతిరెడ్డిపాడును అడ్డుకునేందుకు ప్రయత్నించారని చంద్రబాబు ప్రభుత్వానికి రాయలసీమ మీద ఎందుకంత కోపమో తెలియదన్నారు. చంద్రబాబే రాయలసీమకు మరణ శాసనం రాశారని తెలిపారు.1995లో ఆల్మట్టి డ్యాం నిర్మాణాన్ని ఆపలేదు. అప్పటినుంచే చంద్రబాబు రాయలసీమ విషయంలో కుట్రలు జరుపుతున్నారని తెలిపారు. ఇప్పుడు రాయలసీమ లిఫ్టుపై చంద్రబాబు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తే అక్కడి ప్రజలు సహించరన్నారు. ఆల్మట్టి నుండి జూరాలకు నీరు వచ్చేసరికే వాటిని పక్క రాష్ట్రాలు దోచేస్తున్నాయి. శ్రీశైలంలో 800 అడుగులకు నీరు రాకముందే తెలంగాణకు జలాలు వెళుతున్నాయి. ఇక వీటన్నిటిని దాటి ఇక రాయలసీమకు నీరు ఏప్పుడు వస్తుందని ఎమ్మెల్యే ప్రశ్నించారు. శ్రీశైలం ప్రాజెక్టులో కనీసం డేడ్ స్టోరేజీ వాటర్ కూడా ఉండడం లేదు. చంద్రబాబు నిర్లక్ష్యం వలనే రాష్ట్రంలోని ప్రాజెక్టుల పరిస్థితి దారుణంగా మారిందన్నారు. బ్రహ్మం సాగర్, గండికోట ప్రాజెక్టులను మాజీ సీఎం జగన్ పూర్తి చేశారని ప్రస్తుత ముఖ్యమంత్రి చంద్రబాబుకు రాయలసీమకు చేసిందేంటని ప్రశ్నించారు. మంత్రి నిమ్మలతో చంద్రబాబు మాట్లాడించిన మాటలను వెంటనే వెనక్కు తీసుకోవాలని రాయలసీమ ఎత్తిపోతల పథకాన్ని సంవత్సరంలో పూర్తి చేయాలని ఎమ్మెల్యే శ్రీకాంత్ రెడ్డి డిమాండ్ చేశారు. ఇప్పటికైనా రాయలసీమ ప్రజల ఆవేదనను ముఖ్యమంత్రి చంద్రబాబు అర్థం చేసుకోవాలని తెలిపారు. తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కూడా చంద్రబాబుపై ఒత్తిడి చేసి రాయలసీమ లిఫ్ట్ ఇరిగేషన్ పై పనిచేసే కార్యక్రమాల్ని ఆపించించానని తెలిపారని గడికోట శ్రీకాంత్ రెడ్డి అన్నారు.. గతంలో చంద్రబాబు ఎన్నోసార్లు విభిన్న కారణాలతో పనులను నిలిపివేశారని ఒకసారి ఎన్విరాన్మెంటల్ క్లియరెన్స్ లేకపోవడంతో ఆపామని, మరలా ఇతర కారణాలు చెప్పారని విమర్శించారు. అలమట్టి ప్రాజెక్టు ఎత్తు పెంపును కూడా తిరస్కరించడం గురించి, అలాగే ప్రస్తుతం కర్ణాటక ప్రభుత్వం స్టోరేజ్ స్థాయిని రెండింతలు పెంచుతున్న విషయం పై ఏపీ ప్రభుత్వం స్పందించడానికి సిద్ధంగా లేకపోవడం పై కూడా ప్రశ్నించారు . గత 20 సంవత్సరాల్లో కేవలం నాలుగు సంవత్సరాలకే మాత్రమే నీటి విడుదలను ప్రాధాన్యం ఇచ్చారని అన్నారు. అనేక సంవత్సరాలుగా నీటి సమస్యతో కష్టపడుతున్న రాయలసీమ ప్రజలకు నీటి ఇబ్బంది ఇంకా కొనసాగుతోందని అతడు అభిప్రాయపడ్డారు. అయితే, పోతిరెడ్డిపాడు ప్రాజెక్టు సామర్థ్యం పెంపు వల్ల అనేక ప్రాజెక్టులకు నీళ్లు రావడంలో మార్పులు చూపితే కూడా నిజానికి నీటి విడుదల విషయంలో సరైన సమాధానాలు లేవని వ్యాఖ్యానించారు. ఇక, శ్రీశైలం ప్రాజెక్టు నుంచి నీటిని విడుదల చేయడానికి 881 అడుగులు కావాలన్నారు.. కానీ, ఆ స్థాయికి నీటిని నిలుపకపోవడం వల్ల ఇబ్బందులు కొనసాగుతుండటాన్ని శ్రీకాంత్ ప్రశ్నించారు. అంతేకాదు, నారాయణపూర్, జూరాల నిండిన తర్వాతే శ్రీశైలం నీళ్లు రావాల్సిన అవసరం ఉన్నప్పటికీ.. ఇప్పటి వరకు సరైన చర్యలు తీసుకోలేదన్న అనుమానం వ్యక్తం చేశారు. నీటి హక్కులు, ప్రాజెక్టులను అమలు చేసే విధానంలో సమ సమానత్వం లేదు అని, దిగువ రాష్ట్రాలకు ఎక్కువ హక్కులు ఉన్నట్టు భావిస్తున్నామని కూడా ఆయన అభిప్రాయపడ్డారు. వైఎస్ఆర్, జగన్ ప్రభుత్వం తొలగించిన ప్రాజెక్టులు, నీటి పంపిణీ సముచితంగా జరగడం లేదని విమర్శించారు. మీరు వాదించే అంశాలను బట్టి మీరు చెబుతున్నది సరైనదేనా? అన్న ప్రశ్నను నేరుగా చంద్రబాబుకే వేశారు.. అయితే, ఎగువ ప్రాజెక్టులపై చంద్రబాబు, రేవంత్ రెడ్డి ఇద్దరూ కలిసి పోరాడాలని పిలుపునిచ్చారు.

# కూటమి అరాచకం



(మొదటి పేజి (తరువాయి)

విమర్శించారు. నచ్చని వారిపై తప్పుడు కేసులు మోపడం కూటమికి పరిపాటిగా మారిందని రోజా టార్గెట్ చేశారు.పిన్నెల్లి రామకృష్ణారెడ్డి కుటుంబానికి వైసీపీ అండగా నిలుస్తుందని స్పష్టం చేశారు. రాష్ట్ర పరువును గంగపాలు చేసి, సంపద సృష్టి పేరుతో రూ.3లక్షల కోట్లు అప్పులు చేశారన్నారు. కూటమి పాలనలో రాష్ట్రంలో అభివృద్ధి, సంక్షమం శూన్యమని రోజా విమర్శించారు. రాయలసీమకు న్యాయం చేస్తున్నట్టు బిల్డప్ ఇస్తున్నారని,కానీ సీఎం చంద్రబాబు రాయలసీమకు వెన్నుపోటు పొడిచారని రోజా మండిపడ్డారు.రాయలసీమ కరువు పరిష్కార లిఫ్ట్ ఇరిగేషన్‌ను తానే ఆపించానని తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి చెప్పారని, కానీ చంద్రబాబు దీనిపై ఏమీ మాట్లాడటం లేదన్నారు.హైదరాబాదులోని తన ఆస్తుల రక్షణ కోసమే చంద్రబాబు ఈ ఘోరానికి ఒడిగట్టారని రోజా వ్యాఖ్యానించారు. రాయలసీమకు అన్యాయం జరుగుతుండగా డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ మౌనంపై రోజా ప్రశ్నించారు.పవన్ చంద్రబాబుకు మరో పదిహేనేళ్లు కత్తి అందిస్తారా అంటూ మాజీ మంత్రి రోజా నిలదీశారు. బోగాపురం విమానాశ్రయం క్రెడిట్ చోరీలో కూటమి ప్రమేయం ఉందని రోజా ఆరోపించారు. కేంద్ర మంత్రి రామ్మోహన్ నాయుడు మైకుల ముందు హీరో, చేసేది జీరో అని విమర్శించారు.

# వందేభారత్ స్లీపర్ కోచ్‌పై ఆసక్తి



న్యూ ఢిల్లీ (తెలుగోడు) జనవరి 6 :

ఇప్పటివరకు పగటి ప్రయాణాలకే పరిమితమైన వందే భారత్ బ్రాండ్, ఇక రాత్రి ప్రయాణాల్లోనూ తన సత్తా చూపించేందుకు సిద్ధమవుతోంది. దేశంలోనే తొలి వందే భారత్ స్లీపర్ ట్రైన్ ఈ నెలలో పట్టాలెక్కనుండటంతో, రైల్వే ప్రయాణికుల్లో ఆసక్తి భారీగా పెరిగింది. హౌరా-గువాహటి మార్గంలో ప్రారంభం కాబోతుంది ఈ సెమీ హైస్పీడ్ స్లీపర్ ట్రైన్. అయితే అసలు ఈ వందే భారత్ స్లీపర్ ట్రైన్ లో ఒక్క కోచ్ తయారీకి ఎంత ఖర్చు అయింది? అనే ప్రశ్న ఆసక్తికరంగా మారింది.ఈ వందే భారత్ స్లీపర్ ట్రైన్‌ను నార్త్ ఈస్ట్ ఫ్రంటియర్ రైల్వే జోన్ నిర్వహించనుండగా, భారత్ ఎర్త్ మూవర్స్ లిమిటెడ్ సంస్థ దీన్ని తయారు చేసింది. ఇంటిగ్రల్ కోచ్ ఫ్యాక్టరీ టెక్నాలజీతో రూపొందించిన ఈ రైలు, గంటకు 180 కిలోమీటర్ల గరిష్ట వేగాన్ని అందుకోవడం కూడా మనం చూశాం. ఆరెంజ్-గ్రే కలర్ థీమ్‌తో రూపొందిన ఈ ట్రైన్, లుక్ పరంగానూ సంప్రదాయ రైళ్లకు భిన్నంగా ఉంది. ఈ ట్రైన్‌కు సంబంధించి అందరిలోనూ ఆసక్తి కలిగిస్తున్న అంశం ఒక కోచ్ ఖర్చు ఎంత?

రైల్వే మంత్రి వెల్లడించిన వివరాల ప్రకారం, వందే భారత్ స్లీపర్ ట్రైన్‌లోని ఒక్క కోచ్ ధర రూ. 8 నుంచి రూ. 8.5 కోట్ల వరకు ఉంటుందని అంచనా. ఇది మెట్రో రైళ్ల కోచ్‌లతో పోలిస్తే తక్కువే. సాధారణంగా మెట్రో కోచ్‌ల ధరలు రూ. 10 నుంచి రూ. 10.5 కోట్ల వరకు ఉంటాయని అధికారులు చెబుతున్నారు. ఈ ట్రైన్ కోసం దీజుమీా మొత్తం 16 కోచ్‌లతో కూడిన 10 ర్యాక్ లను తయారు చేయనుంది.రైల్వే శాఖ ఇప్పటికే వందే భారత్ ట్రైన్ల ఉత్పత్తిని వేగవంతం చేసింది. ప్రస్తుతం దేశవ్యాప్తంగా 200కి పైగా వందే భారత్ ట్రైన్లు వివిధ దశల్లో తయారవుతున్నాయి. ఈ క్రమంలోనే 2026 చివరి నాటికి 12 వందే భారత్ స్లీపర్ ట్రైన్లను ప్రవేశపెట్టాలని రైల్వే శాఖ లక్ష్యంగా పెట్టుకుంది.ఫీచర్ల విషయానికి వస్తే, ఈ స్లీపర్ ట్రైన్ ప్రయాణికుల అనుభూతిని పూర్తిగా మార్చేలా రూపొందించారు. మొత్తం 16 కోచ్‌లలో, 11 కోచ్‌లు 3 టియర్ ాజ, 4 కోచ్‌లు 2 టియర్ ాజ, ఒక కోచ్ ఫస్ట్ ాజగా ఉంటాయి. మొత్తం ప్రయాణికుల సామర్థ్యం 823 మంది. ఎర్గోనామిక్ డిజైన్‌తో రూపొందించిన బెర్త్స్, మెరుగైన కుషనింగ్‌తో రాత్రి ప్రయాణాన్ని మరింత సౌకర్యవంతంగా మార్చనున్నాయి.భద్రత విషయంలోనూ ఎలాంటి రాజీ లేదు. ఈ ట్రైన్‌లో కవచ్ యాంటీ కలిజన్ సిస్టమ్, ఎమర్జెన్సీ టాక్ బ్యాక్ సౌకర్యం, అధునాతన డ్రైవర్ క్యాబిన్ ఏర్పాటు చేశారు. అలాగే ఆటోమేటిక్ డోర్లు, వెస్టిబ్యూల్ కనెక్షన్లు, మెరుగైన సస్పెన్షన్ సిస్టమ్ వల్ల తక్కువ శబ్దంతో సాఫీగా ప్రయాణించే అవకాశం ఉంటుంది. పరిశుభ్రత కోసం ప్రత్యేక డిస్‌ఇన్ఫెక్షన్ టెక్నాలజీని కూడా అమలు చేశారు.మొత్తానికి, వందే భారత్ స్లీపర్ ట్రైన్ కేవలం మరో కొత్త రైలు మాత్రమే కాదు. ఇది భారతీయ రైల్వే దీర్ఘదూర రాత్రి ప్రయాణాల ముఖచిత్రాన్ని మార్చే ప్రయత్నంగా చెప్పవచ్చు. స్పీడ్, లగ్జరీ, సేఫ్టీ మూడింటినీ ఒకేసారి అందించే ఈ ట్రైన్, రాబోయే రోజుల్లో ప్రయాణికుల ఫస్ట్ ప్రయారిటీగా మారే అవకాశాలు కనిపిస్తున్నాయి.ు.

# ఢిల్లీకి సిఎం

(మొదటి పేజి (తరువాయి)

చంద్రబాబు ప్రయత్నాలు చేస్తున్నారు. అదే విధంగా హౌసింగ్ తో పాటుగా రహదారులు, రైల్ కనెక్టివిటీ గురించి ఈ సమావేశంలో కొత్త ప్రతిపాదనలు అందించే అవకాశం కనిపిస్తోంది. ఇక, కీలక మైన అమరావతికి చట్టబద్దత పైనా చర్చించనున్నట్లు సమాచారం.ఇప్పటికే 2024 నుంచి అమరావతి ఏపీ రాజధానిగా కేంద్రం చట్టబద్దత కల్పిస్తూ పార్లమెంట్ లో చట్టం చేసేందుకు వీలుగా ఏపీ ప్రభుత్వం కేంద్ర హెూం శాఖకు లేఖ రాసింది. 2014-2024 వరకు హైదరాబాద్ ఉమ్మడి రాజధానిగా ఉంది. దీంతో.. 2024 జూన్ 2 నుంచి అమరావతి ఏపీ శాశ్వత రాజధానిగా గుర్తిస్తూ ఈ పార్లమెంట్ లో బిల్లు ప్రతిపాదించేందుకు కసరత్తు జరుగుతోంది. ఈ అంశం పైన ప్రధానంగా చర్చించి.. తుది నిర్ణయం తీసుకునే అవకాశం కనిపిస్తోంది. అదే విధంగా కేంద్రం ఈ సమావేశాల్లో కీలక బిల్లులు ప్రతిపాదించనుంది. జమిలి ఎన్నికల పైన బిల్లు తీసుకొచ్చే ఆలోచన చేస్తోంది. మిత్రపక్షలతోనూ ఈ అంశాల పైన బీజేపీ నాయకత్వం చర్చిస్తోంది. దీంతో ఈ సారి ఢిల్లీ పర్యటనలో చంద్రబాబు సమావేశాలు.. నిర్ణయాలు కీలకంగా మారనున్నాయి.

# ఆపింది ఎన్‌జిటి

(మొదటి పేజి (తరువాయి)

కోసం ట్రిబ్యునల్‌లో గట్టిగా వాదిస్తే అనుమతులు వస్తాయి. 2014కు ముందు కాంగ్రెస్ ప్రభుత్వం జీవోలు ఇచ్చింది.. కానీ, నీటి కేటాయింపులు మాత్రం చేయలేదు. ఆ తరువాత కేసీఆర్ 299 టీఎంసీలకు సంతకం చేసి.. తెలంగాణకు వచ్చిన అవకాశాన్ని కోల్పోయారు. కాంగ్రెస్, బీఆర్ఎస్‌కు చిత్తశుద్ధిలేదు. ఒక్క ప్రాజెక్టు కూడా పూర్తి చేయలేదు. దీనికి కేసీఆర్ ఏం సమాధానం చెబుతారు. కేఆర్ఎంబీ కొత్తగా నీటి కేటాయింపులు చేయదు‘ అని పేర్కొన్నారు.

# సంక్రాంతికి ఆర్టీసి స్పెషల్ సర్వీసులు

## అదనంగా 8,432ప్రత్యేక బస్సులు

అమరావతి (తెలుగోడు) ,జనవరి 6 :

సంక్రాంతి పండుగకు సొంతూళ్లకు వెళ్లే వారికోసం ఏపీఎస్ఆర్టీసీ ప్రత్యేక ఏర్పాట్లు చేసింది. రద్దీ దృష్ట్యా రోజూ నడిచే రెగ్యులర్ సర్వీసులకు అదనంగా 8,432 ప్రత్యేక బస్సులను ఏర్పాటు చేసినట్లు ప్రకటించింది. ఈసారి స్త్రీశక్తి పథకం దృష్ట్యా రాష్ట్రంలో పలు ప్రాంతాల మధ్య ప్రత్యేక బస్సుల ఏర్పాటులో ప్రాధాన్యత ఇస్తున్నట్లు ఆర్టీసీ తెలిపింది. 71 శాతం బస్సులను రాష్ట్రంలోని పలు ప్రాంతాల మధ్య ప్రత్యేక సర్వీసులుగా నడపాలని నిర్ణయించింది. గ్రామాలు, మండలాలు, పట్టణాల మధ్య రద్దీ గణనీయంగా పెరిగిన దృష్ట్యా.. వీటి మధ్య 6 వేల ప్రత్యేక బస్సులు ఏర్పాటు చేసింది. ఇతర రాష్ట్రాల్లోని హైదరాబాద్, బెంగళూరు, చెన్నై ప్రాంతాలకు 2,432 ప్రత్యేక బస్సు సర్వీసులు నడిపేందుకు కేటాయించింది. పండుగ ముందు రోజుల్లో మొత్తం 3,857 ప్రత్యేక బస్సులు నడుపుతున్నారు. వీటిలో హైదరాబాద్‌కు 240, బెంగళూరుకు 102, చెన్నైకు 15 బస్సులు ఏర్పాటు చేయగా... రాష్ట్రంలోని పలు ప్రాంతాలకు 3500 ప్రత్యేక బస్సులు ఏర్పాటు చేశారు. పండుగ తిరుగు ప్రయాణానికి మొత్తం 4,575 బస్సులు ఏర్పాటు చేశారు. హైదరాబాద్‌కు 1800, బెంగళూరు 200, చెన్నై 75 ప్రత్యేక బస్సులు ఏర్పాటు చేయగా.. వీటిలో రాష్ట్రంలోని పలు ప్రాంతాల మధ్య నడిపేందుకు 2500 బస్సులు ఏర్పాటు చేశారు. ప్రత్యేక బస్సుల్లోనూ సాధారణ ఛార్జీలే వసూలు చేయనున్నట్లు ఆర్టీసీ ప్రకటించింది. దూర ప్రాంతాలకు నడిచే ప్రత్యేక బస్సుల్లో ముందస్తు రిజర్వేషన్ సదుపాయం కల్పించినట్లు తెలిపింది.

# హామీల అమలులో విఫలం

## కూటమి రెండేళ్ల పాలనపై వైయస్ షర్మిల



అమరావతి (తెలుగోడు) ,జనవరి 6 :

ఏపీలో గత ఎన్నికలకు ముందు కూటమి పార్టీలు ఇచ్చిన ఓ హామీ నిలబెట్టుకోవడంలో రెండేళ్లయినా ప్రభుత్వం విఫలమవుతోందని రాష్ట్ర కాంగ్రెస్ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల ఆరోపించారు. కూటమి రెండేళ్ల పాలన హామీలు ఘనం..అమలుకు ఘరానా మోసం అన్నారు. ఏటా జనవరి వస్తోంది.. పోతుందని..సంవత్సరాలు మారుతూ క్యాలెండర్ మారుతున్నా..ఫస్ట్ తారీఖున ఇస్తామని చెప్పిన జాబ్ క్యాలెండర్ కి మాత్రం దిక్కులేదని షర్మిల విమర్శించారు.రికార్డు చేసి పెట్టుకోండని ఇచ్చిన వాగ్దానానికి విలువ లేదని షర్మిల తెలిపారు. ఉద్యోగాల పేరుతో ఆశ చూపి, భారీగా నిరుద్యోగుల ఓట్లు దండుకుని, రెండో ఏడాది కూడా జాబ్ క్యాలెండర్ పై ఊసెత్తకుండా వారి జీవితాలతో చెలగాటం ఆడేందుకు కూటమి ప్రభుత్వానికి సిగ్గుండాలని షర్మిల విమర్శించారు. గత వైసీపీ ప్రభుత్వం 5 ఏళ్లు జాబ్ క్యాలెండర్ పేరుతో యువత చెవుల్లో పూలు పెడితే, ఇప్పుడు కూటమి ప్రభుత్వం ఏకంగా క్యాలీఫ్లవర్లు పెడుతోందన్నారు.2025 జనవరి 1 నుంచి క్రమం తప్పని జాబ్ క్యాలెండర్ ఎక్కడ ? అని షర్మిల చంద్రబాబును ప్రశ్నించారు. రెండేళ్లలో రెండు జాబ్ క్యాలెండర్ల సంగతేంటన్నారు. ఇదిగో అదిగో అని ఊరించడం తప్ప ఉద్యోగాల భర్తీ షెడ్యూల్ ఏదన్నారు.కూటమి ప్రభుత్వ హామీ జాబ్ క్యాలెండర్ కాదు..జోక్ క్యాలెండర్ అన్నారు. నిరుద్యోగ బిడ్డలను దగా చేసిన దగా క్యాలెండర్ అని విమర్శించారు. జాబ్ క్యాలెండర్ కోసం రాష్ట్ర వ్యాప్తంగా దాదాపు 50 లక్షల మంది నిరుద్యోగ బిడ్డలు ఎదురు చూస్తున్నారన్నారు. ఉన్నది అమ్ముకుని సైతం కోచింగులు తీసుకొంటున్నారని, ఉద్యోగాలు ఇస్తారా లేదా అనే తీవ్ర ఆందోళనలో ఉన్నారని గుర్తుచేశారు.ఆయా ప్రభుత్వ విభాగాల్లో కలిపి ఖాళీలు 2 లక్షలకు పైగా ఉన్నట్లు అంచనా ఉందన్నారు. వెంటనే 2 లక్షల ఉద్యోగాలకు సంబంధించి జాబ్ క్యాలెండర్ తక్షణం విడుదల చేయాలన్నారు. కూటమి ప్రభుత్వం కొలువయ్యాక కొలువులు ఇస్తామని ఇచ్చిన హామీని నిలబెట్టుకోవాలని, రాష్ట్ర నిరుద్యోగుల పక్షన కూటమి ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నట్లు షర్మిల తెలిపారు.




పెద్దవడుగూరు ఆరోగ్య కేంద్రంలో కుష్టువ్యాధి నిర్మూలనపై అవగాహన కలిగిస్తున్న డీపీఎంఓ రామచంద్ర

## కుష్టువ్యాధి నిర్మూలనపై అవగాహన

**డిపిఎమ్ఓ రామచంద్ర..**

**యాడికి (తెలుగోడు), జనవరి 6:**
పెద్దవడుగూరు మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో మంగళవారం ఆశా డే సందర్భంగా డి పి ఎం ఓ రామచంద్ర ఆశాలు, హెల్త్ స్టాప్ సిబ్బందికి కుష్టువ్యాధిపై అవగాహన కల్పించారు. స్పర్శ లేని మచ్చలు, రాగి రంగు మచ్చలు, మందమైన మచ్చలు, కాళ్లు చేతులు తిమ్మర్లు రావడం, వంకర్లు పోవటం అరికాలు, పాదాలు స్పర్శ కోల్పోవడం, కనురెప్పల వెంట్రుకల రాలిపోవడయ తదితర లక్షణాలు ఉంటే సిబ్బంది వెంటనే ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి తీసుకురావాలన్నారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ పుష్పలత. డీపీఎంవో రామచంద్ర. సి హెచ్ ఓ బిహెచ్ఎన్. సూపర్వైజర్ శ్రీనివాస్. ఏఎన్ఎంలు. ఆశా కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.


చంద్రగిరి గొల్ల రాధ జన్మదిన వేడుకల్లో పాల్గొన్న వైకాపా నాయకులు కార్యకర్తలు

## ఘనంగా వైసిపి జిల్లా మహిళా విభాగం ఉపాధ్యక్షురాలు చంద్రగిరి గొల్ల రాధ జన్మదిన వేడుకలు

**గుత్తి (తెలుగోడు), జనవరి 6 :**
గుత్తి మున్సిపాలిటీ పరిధిలోని సురసింగన్నపల్లి గ్రామంలో మంగళవారం వైఎస్ఆర్సిపి జిల్లా మహిళా విభాగం ఉపాధ్యక్షురాలు చంద్రగిరి గొల్ల రాధ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా గుత్తి మున్సిపల్ చైర్ పర్సన్ వన్నూరు బి, వైఎస్ఆర్సిపి నాయకురాలు డాక్టర్ శాంతిప్రియ తో పాటు పలువురు వైఎస్ఆర్సిపి నాయకులు కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. ఈ సందర్భంగ పార్టీ నాయకులు కార్యకర్తలు ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ చేసి సంబరాలు జరుపుకున్నారు. కార్యక్రమంలో వైసిపి నాయకులు రంగస్వామి జక్కలచెరువు రాజన్న కౌన్సిలర్ రమణ తోపాటు జక్కలచెరువు మాముడూరు బసినేపల్లి ,బసినేపల్లి తాండతో పాటు సూర సింగనపల్లి గ్రామస్తులు వైసిపి కార్యకర్తలు పాల్గొన్నారు.

## జేసీ కికెట్ సీజన్-4 మహా సంగ్రామం ప్రారంభం

**టాస్ వేసి, బ్యాటింగ్ చేసి పోటీలను ప్రారంభించిన ఎమ్మెల్యే జేసీ అస్మిత్‌రెడ్డి**

**తాడిపత్రి (తెలుగోడు), జనవరి 6:**
పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కాలేజ్ మైదానంలో జేసీ క్రిట్ మహాసంగ్రామం సీజన్-4 క్రిట్ మహా సంగ్రామం మంగళవారం ఘనంగా ప్రారంభమైంది. శాసనసభ్యులు జేసీ అస్మిత్ రెడ్డి టాస్ వేసి బ్యాటింగ్ చేసి జేసీ క్రిట్ సీజన్-4 పోటీలను ప్రారంభించారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే జేసీ అస్మిత్‌రెడ్డి మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతంలోని మట్టిలో మాణిక్యాలను వెలికితీసేందుకు ఈ జేసీ క్రిట్ సీజన్-4 క్రీడలు దోహదపడతాయని పేర్కొన్నారు. ఈ టోర్నీలో దాదాపు 36 జట్లు పాల్గొంటున్నాయని తెలిపారు. ఈ జేసీ క్రిట్ సీజన్-4 పోటీలలో పాల్గొన్న క్రీడాకారులు అత్యంత ప్రతిభ చాటాలని కోరారు. ఈ కార్యక్రమంలో భారతీయ జనతా పార్టీ స్టేట్ లీగల్ సెల్ కన్వీనర్ పీవీ ప్రతాప్ రెడ్డి, జనసేన పార్టీ నియోజకవర్గ అధ్యక్షుడు శ్రీకాంత్ రెడ్డి, కూటమి నేతలు పాల్గొన్నారు.


జేసీ క్రిట్ సీజన్-4 పోటీలను ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే జేసీ అస్మిత్‌రెడ్డి


కూటమి నేతలతో కలిసి క్రిట్ పోటీలను తిలకిస్తున్న ఎమ్మెల్యే జేసీ అస్మిత్‌రెడ్డి

## శ్రీసుబ్రహ్మణ్యస్వామిని దర్శించుకున్న హరిదాస పండితుడు సింహాచలశాస్త్రి

**ఆత్మకూరు (తెలుగోడు), జనవరి 6 :**
ప్రముఖ హరిదాస పండితులు బ్రహ్మశ్రీ ముప్పవరపు సింహాచలశాస్త్రి మంగళవారం సుబ్రహ్మణ్యేశ్వర స్వామి వారిని దర్శించుకున్నారు. గుంటూరు వాసి అయిన సింహాచల శాస్త్రి ప్రముఖ సంస్కృత హరిదాస కథకులు. అనంతపురం నగరంలో హరికథ వినిపించడానికి వచ్చారు. ఆయన ఆలయాన్ని పరిశీలించి భవిష్యత్తులో మంచి వైభవంగా కొనసాగుతుందని అన్నారు. దేవాదాయ శాఖ, పాలకమండలి వారికి దర్శన భాగ్యం కల్పించి ఆశీస్సులు అందజేశారు. దేవాలయ పునర్నిర్మాణానికి ప్రతిపాదనలు సిద్ధం చేసి దేవాదాయ శాఖకు అప్పగించిన విషయాన్ని పాలకమండలి వారి దృష్టికి తీసుకువచ్చారు. ఆలయ పునర్నిర్మాణం త్వరలో జరగాలని ఆయన ఆకాంక్షించారు.


పంపనూరులో శ్రీ సుబ్రహ్మణ్యేశ్వర స్వామిని దర్శించుకున్న హరిదాస పండితుడు బ్రహ్మశ్రీ ముప్పవరపు సింహాచలశాస్త్రి

# కందుల కొనుగోలు కేంద్రం ప్రారంభం

**ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం .**

**గుత్తి (తెలుగోడు), జనవరి 6:**
గుత్తి మార్కెట్ యార్డ్‌లో ఏపీ మార్క్‌ఫెడ్, నాఫెడ్ ఆధ్వర్యంలో కందులు కొనుగోలు కేంద్రాన్ని ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం మంగళవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా ఉన్న రైతులను ఆదుకునే ప్రభుత్వం ఉంది అంటే అది మన ఎన్డీఏ కూటమి ప్రభుత్వమన్నారు. ప్రభుత్వం నిర్ణయించిన గరిష్ట ధర ఒక్క క్వింటం 8000 రూపాయలు ప్రకారం కొనుగోలు చేయడం జరుగుతుంది కావున ఈ అవకాశాన్ని గుత్తి మరియు పామిడి మండల పట్టణాలలో ఉండే రైతులందరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. అనంతరం కంది రైతులు మాట్లాడుతూ ఇదివరకు ఎప్పుడు రైతులకు సరైన గిట్టుబాటు ధర అందేది కాదని, ఎన్డీఏ కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాగానే గిట్టుబాటు ధర కల్పించారన్నారు. ఎన్డీఏ కూటమి ప్రభుత్వానికి, ముఖ్య మంత్రివర్యులు నారా చంద్రబాబు నాయుడు, శాసనసభ్యులు గుమ్మనూరు జయరాంకి రుణపడి ఉంటామని తెలిపారు ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే సోదరుడు నారాయణస్వామి, ఎమ్మెల్యే తనయుడు గుత్తి మరియు పామిడి ఇన్చార్జి గుమ్మనూరు ఈశ్వర్ , గుత్తి మార్కెట్ యార్డ్ చైర్మన్ జక్కల చెరువు ప్రతాప్, వైస్ చైర్మన్, డైరెక్టర్లు, ఎన్డీఏ కూటమి నాయకులు, కార్యకర్తలు మరియు అనుబంధ కమిటీ సభ్యులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.


మాట్లాడుతున్న ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం


కందుల కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం

**పెద్దమ్మ తల్లి జాతరలో పాల్గొన్న**

# మాజీ ఎమ్మెల్యే కేతిరెడ్డి పెద్దారెడిని అడ్డుకున్న పోలీసులు

**తాడిపత్రి (తెలుగోడు), జనవరి 6:**
పెద్దపప్పూరు మండలం నామనాంక పల్లె గ్రామంలో మంగళవారం జరిగిన శ్రీ పెద్దమ్మ తల్లి దేవర కార్యక్రమానికి హాజరైన మాజీ శాసనసభ్యులు కేతిరెడ్డి పెద్దారెడ్డిని పోలీసులు అడ్డుకున్నారు. వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకుల ఆహ్వానం మేరకు శ్రీ పెద్దమ్మ తల్లి దేవరకు మాజీ ఎమ్మెల్యే కేతిరెడ్డి పెద్దారెడ్డి హాజరైనారు. పెద్దపప్పూరు సీఐ రామసుబ్బయ్య, పిఎస్ఐ చంద్రశేఖర రెడ్డి, తాడిపత్రి పట్టణ ఎస్ఐ గౌస్ నామనాంక పల్లె గ్రామం నుంచి వెళ్ళిపోవాలని మాజీ ఎమ్మెల్యే కేతిరెడ్డి పెద్దారెడ్డిని అదేశించారు. పోలీసుల తీరుపై మాజీ ఎమ్మెల్యే కేతిరెడ్డి పెద్దారెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు. దైవకార్యానికి వెళ్లకుండా పోలీసులు అడ్డుకోవడం ఏమిటని మండిపడ్డారు. పోలీసులు తనను అడ్డుకునేందుకు అత్యుత్సాహం చూపుతున్నారన్నారు. గ్రామంలో ఎలాంటి అవాంఛిత సంఘటనలు తలెత్తకుండ ముందస్తు చర్యలలో భాగంగా వైకాపా మాజీ ఎమ్మెల్యే కేతిరెడ్డి పెద్దారెడ్డిని పోలీసులు అడ్డుకున్నట్లు సమాచారం.


మాజీ ఎమ్మెల్యే కేతిరెడ్డి పెద్దారెడ్డిని గ్రామం నుంచి పంపిస్తున్న పోలీసులు


మాజీ ఎమ్మెల్యే కేతిరెడ్డి పెద్దారెడ్డిని తోసుకుంటూ తీసుకువెళ్తున్న పోలీసులు

# అభివృద్ధిలో దేశాన్ని అగ్రగామిగా నిలుపుతున్న ప్రధాని మోదీ

**బిజేపి ఓబిసి మోర్చా జిల్లా ఉపాధ్యక్షులు మనోజ్ కుమార్..**

**పామిడి (తెలుగోడు), జనవరి 6 :**
ప్రపంచ దేశాలు కీర్తించేలా భారతదేశాన్ని అభివృద్ధిలో అగ్రగామిగా నిలుపుతున్న ఘనత ప్రధానమంత్రి నరేంద్రమోదీకే దక్కుతుందని బిజేపి ఓబిసి మోర్చా జిల్లా ఉపాధ్యక్షులు మనోజ్ కుమార్ పేర్కొన్నారు. భారతీయ జనతా పార్టీ జిల్లా అధ్యక్షులు లాలెప్ప నాగేంద్ర అందించిన నియామక ఉత్తర్వులకు మంగళవారం పత్రికలకు విడుదల చేశారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షులు లాలెప్ప నాగేంద్ర మాట్లాడుతూ భారతీయ జనతా పార్టీలో క్రియాశీలక సభ్యుడైన మనోజ్ కుమార్ పార్టీ పట్ల చూపించిన సేవాభావం, అంకితాభావం, నాయకత్వ లక్షణాలను పరిగణలోకి తీసుకుని ఓబిసి మోర్చా జిల్లా ఉపాధ్యక్షులుగా ఎంపిక చేశామన్నారు. ఆయన పార్టీ సిద్ధాంతాలను ప్రజల్లోకి తీసుకెళ్లి మరింత బలోపేతం చేయటంలో విశ్వాసం నిబద్ధతతో ముందకెళ్తారన్న నమ్మకం మమకుందని తెలియజేశారు. ఓబిసి మోర్చా జిల్లా ఉపాధ్యక్షులుగా ఎన్నికైన మనోజ్ కుమార్ మాట్లాడుతూ అటు కేంద్రం ఇటు రాష్ట్రంలోని ఎన్డీఏ ప్రభుత్వాలు ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా సంక్షేమ పథకాలను అమలు చేస్తూ అద్భుతమైన పాలనను అందిస్తున్నాయని తెలిపారు. దేశాన్ని ఆదర్శవంతంగా తీర్చిదిద్దాలని దేశాభివృద్ధి ప్రజాసంక్షమమే లక్ష్యంగా ముందుకు సాగుతున్న ప్రధానమంత్రి నరేంద్రమోదీ అనేక పథకాలను అమలు చేస్తూ మార్గదర్శకులుగా నిలుస్తున్నారన్నారు. ఎన్డీఏ ప్రభుత్వాలు అమలు చేస్తున్న పథకాలను సాధిస్తున్న అభివృద్ధిని ప్రజలకు వివరిస్తూనే పార్టీకి మరింత బలోపేతం చేస్తామన్నారు. తనను ఓబిసి మోర్చా జిల్లా ఉపాధ్యక్షులుగా ఎన్నిక చేసిన జిల్లా అధ్యక్షులు లాలెప్ప నాగేంద్ర, అందుకు సహకరించిన నాయకులందరికీ కృతజ్ఞతలు తెలిపారు.


మనోజ్ కుమార్‌కు నియామక ఉత్తర్వులు అందజేస్తున్న బిజేపి ఓబిసి మోర్చా జిల్లా అధ్యక్షులు లాలెప్ప నాగేంద్ర

# విద్యరంగంలో మౌలిక వసతుల కల్పనకు కూటమి ప్రభుత్వం అధిక ప్రాధాన్యత

**యువనేత గుమ్మనూరు ఈశ్వర్..**

**గుత్తి (తెలుగోడు), జనవరి 6:**
విద్యా రంగంలో దీర్ఘకాలికంగా నెలకొన్న సమస్యలను పరిష్కరించి వాటిలో మౌలిక వసతుల కల్పనకు కూటమి ప్రభుత్వం అధిక ప్రాధాన్యతనిస్తోందని ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం కుమారుడు గుత్తి మండల ఇంచార్జ్ గుమ్మలూరు ఈశ్వర్ పేర్కొన్నారు. మంగళవారం మండల పరిధిలోని రాజాపురం సమీపంలో ఉన్న డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ గురుకుల బాలికల పాఠశాలలో 60 లక్షల రూపాయల వ్యయంతో మౌలిక వసతుల సదుపాయం కోసం ఆయన భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ గురుకుల బాలికల పాఠశాల విద్యార్థులు గుమ్మనూరు ఈశ్వర్ కి ఘన స్వాగతం పలికారు. అనంతరం గుమ్మనూరు ఈశ్వర్ మాట్లాడుతూ నాన్న ఎలక్షన్ల ప్రచారం నిమిత్తం ఊరికి వచ్చినప్పుడు స్కూలును సందర్శించారన్నారు. ఇక్కడున్న విద్యార్థులు, ఉపాధ్యాయులు మౌలిక వసతులు సదుపాయాలు సక్రమంగా లేవని ఆయన దృష్టికి తెచ్చారన్నారు. వెంటనే ఎమ్మెల్యే స్పందించి సంబంధిత అధికారులతో మాట్లాడి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ గురుకుల బాలికల పాఠశాలలో 60 లక్షల రూపాయల వ్యయంతో అభివృద్ధి పనులకు ఈరోజు భూమి పూజ చేవామన్నారు. ఈ కార్యక్రమంలో గుత్తి పట్టణం, మండల కూటమి నాయకులు కార్యకర్తలు మరియు అనుబంధ కమిటీ సభ్యులు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు.


అభివృద్ధి పనులకు భూమి పూజ చేస్తున్న గుమ్మనూరు ఈశ్వర్ తదితరులు


గుమ్మనూరు ఈశ్వర్‌కు స్వాగతం పలుకుతున్న పాఠశాల విద్యార్థులు


పెద్దమ్మ తల్లి జాతరకు హాజరైన ఎమ్మెల్యే జేసీ అస్మిత్‌రెడ్డి

## శ్రీ పెద్దమ్మ తల్లి దేవరకు హాజరైన ఎమ్మెల్యే జేసీ అస్మిత్ రెడ్డి

**తాడిపత్రి (తెలుగోడు) జనవరి 6:**
పెద్దపప్పూరు మండలం నామనాంకపల్లి గ్రామంలో శ్రీ పెద్దమ్మ తల్లి దేవర జాతరకు తాడిపత్రి శాసనసభ్యులు జేసీ అస్మిత్‌రెడ్డి హాజరైనారు. శ్రీ పెద్దమ్మ తల్లి అమ్మవారికి ఎమ్మెల్యే జేసీ అస్మిత్ రెడ్డి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం తెలుగుదేశం పార్టీ నాయకులు ఏర్పాటు చేసిన విందులో పాల్గొన్నారు.


పెద్దమ్మ తల్లికి పూజలు చేస్తున్న ఎమ్మెల్యే జేసీ అస్మిత్‌రెడ్డి

## ఆసుపత్రి వద్ద పేదలకు అన్నదానం

**అనంతపురం రూరల్ (తెలుగోడు), జనవరి 6 :**
నిత్యసురభి చారిటబుల్ ట్రస్ట్, పుట్టినిల్లు ఆశ్రమం ఆధ్వర్యంలో చైర్‌పర్సన్ శ్రీమతి.డాక్టర్ .ఎస్. నిర్మలమురళి గారు అనంతపురంలోని ప్రభుత్వ ఆసుపత్రి వద్ద పేదలకు అన్నదానం చేశారు. ట్రస్టు సభ్యులు అనిల్ కుమార్ తండ్రి డేరేంగుల రామ్మోహన్ ప్రథమ వర్ధంతి సందర్భంగా డేరెంగుల లక్ష్మదేవి, కుటుంబ సభ్యుల సహకారంతో ప్రభుత్వ ఆసుపత్రి వద్ద అన్నదాన కార్యక్రమం చేశామన్నారు. అనారోగ్య సమస్యలతో సుదూర ప్రాంతాల నుంచి వస్తున్న ప్రజల ఆకలి తీర్చడం సంతోషంగా ఉందన్నారు. అవసరంలోనూ ఆపదలోనూ ఉన్నవారికి సహాయం చేయాలని కోరారు. ఇవాళ దాదాపు 200 మందికి అన్నదానం చేశామన్నారు. పేదల ఆకలి తీర్చడం అదృష్టంగా భావించి వీలున్న ప్రతి ఒక్కరు అన్నదానం చేయాలని కోరారు. కార్యక్రమంలో ట్రస్ట్ సభ్యులు ఓబులపతి, నబిరసూల్, చంద్రశేఖర్, కృష్ణారెడ్డి, లక్ష్మీనారాయణ తదితరులు పాల్గొన్నారు.


అన్నదానం చేస్తున్న నిత్యసురభి ట్రస్టు సభ్యులు


ఆశ కార్యకర్తల సమావేశంలో మాట్లాడుతున్న వైద్యులు సాయి సుమంత్ రెడ్డి

## జ్వరాలపై ఆశ కార్యకర్తలకు అవగాహన

**డాక్టర్ సాయి సుమంత్ రెడ్డి. .**

**యాడికి (తెలుగోడు), జనవరి 7 :**
యాడికి మండల కేంద్రంలోని ప్రభుత్వ ఆరోగ్య కేంద్రంలో మంగళవారం ఆశా డే కార్యక్రమం నిర్వహించారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రం యాడికి మెడికల్ ఆఫీసర్ సాయి సుమంత్ రెడ్డి ఆధ్వర్యంలో తాడిపత్రి మలేరియా సబ్ యూనిట్ ఆఫీసర్ శ్రీనివాసులు సూపర్వైజర్లు, ఏఎన్ఎంలు, ఆశా కార్యకర్తలకు జ్వరాలపై అవగాహన కల్పించారు. గ్రామంలో తీసిన రక్తపూతలను తీయాలన్నారు. గ్రామంలోని ప్రజలకు వెక్టార్ కంట్రోల్ ఐజిన్ గురించి వివరించారు. ప్రతి శుక్రవారం ఫ్రైడే ఫ్రైడే కార్యక్రమం నిర్వహించాలన్నారు. ఈ కార్యక్రమంలో సి హెచ్ ఓ జుబేదా పీహెచ్ఎన్ శోభకుమారి మేల్ సూపర్వైజర్ రాంప్రసాద్ గౌడ్ ఏఎన్ఎంలు ఎం ఎల్ హెచ్ పి లు ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.


హాజరైన ఏఎన్ఎంలు ఆశా కార్యకర్తలు




పొలం పిలుస్తోంది కార్యక్రమం నిర్వహిస్తున్న వ్యవసాయ అధికారిణి భారతి

# ప్రతి రైతు రబీ పంట నమోదు చేసుకోవాలి

**వ్యవసాయ అధికారిణి భారతి ..**

**తనకల్లు (తెలుగోడు), జనవరి 6:** తనకల్లు మండల పరిధిలోని బాలసముద్రం గ్రామంలో పొలం పిలుస్తోంది కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వ్యవసాయ అధికారిణి భారతి మాట్లాడుతూ రబీ సీజన్లో రైతులు పెట్టిన పంటలు నమోదు చేసుకోవాలని తెలిపారు. వేరుశెనగ పంటను పరిసీలించి పంటలో ఆకుముడుత, పెనుబంకా, తామర పురుగుల నివారణకు క్లోరోపీరేఫోస్ 4 ఎమ్ ఎల్ లీటర్ నీటికీ కలిపి పిచ్చుకరి చెయ్యాలని తెలిపారు. కృత్రిమ ఎరువుల వాడకం తగ్గించి సహజ ఎరువులు, పేడ ఎరువులు పచ్చి రొట్ట ఎరువుల వాడకం వలన పంట దిగుబడి రావడంతో పాటు రైతుకు పెట్టుబడి ఖర్చు తగ్గుతుందని తెలిపారు. సహజ ఎరువులతో పండించిన పంటకు ఎక్కువ డిమాండ్ ఉన్నందున కాబట్టి రైతులందరు తప్పక పాటించాలని తెలియజేసారు.. ఈ కార్యక్రమంలో హాస్పిటల్ డెవలప్‌మెంట్ డైరెక్టర్ సోంపాళ్యం నాగభూషణం, ఎంపిఈఓ కృష్ణవేణి రైతులు పాల్గొన్నారు.



రైతన్నలకు పట్టదారు పాసుపుస్తకాలు అందజేస్తున్న అధికారులు

# భూ రీసర్వే చేసిన గ్రామాల్లో పాస్ పుస్తకాలు పంపిణీ

**బత్తలపల్లి (తెలుగోడు), జనవరి 6:** మండలంలో భూ సర్వే జరిగిన గ్రామాలలో రైతన్నలకు రాజముద్రతో కలిగిన పట్టాదారు పాసుపుస్తకాలు పంపిణీ చేపట్టినట్లు తహసిల్దార్ స్వర్ణలత, ఎంపీడీవో నరసింహనాయుడు తెలిపారు. మంగళవారం మండలం లోని అప్పరా చెరువు, చెన్నరాయపట్నం గ్రామాలలో గ్రామ సభలు నిర్వహించి భూరీసర్వే జరిగిన భూముల యజమానులకు పట్టాదారు పశుపుస్తకములను ప్రజా ప్రతినిధుల సమక్షంలో పంపిణి చేశారు. ఈ కార్యక్రమంలో తహసీల్దారు స్వర్ణలత, ఎంపీడీవో నరసింహనాయుడు, డిప్యూటీ ఎంపీడీవో కృష్ణప్ప, బిజెపి సీనియర్ నాయకులు ఆకులేటి వీరనారప్ప,గ్రామ రెవెన్యూ అధికారులు, గ్రామ సర్వేయర్లు పాల్గొన్నారు.

# రోడ్డు పనుల పరిశీలన

**అమరాపురం (తెలుగోడు), జనవరి 6.** అమరాపురం నుండి వీరాపురం గ్రామంనకు కోటి రూపాయల నిధులతో జరుగుతున్న రోడ్డు పనులను మంగళవారం పంచాయతీరాజ్ శాఖ డి.ఈ. వెంకటేశ్వర్లు పరిశీలించారు. ఈ సందర్భంగా మండల టిడిపి ప్రధాన కార్యదర్శి ఎం.నాగరాజ్, నియోజకవర్గ ఎస్సీ సెల్ ఉపాధ్యక్షుడు చెన్నప్ప, వీరాపురం తెలుగుదేశం పార్టీ నాయకులు డీలర్ రమేష్, భరత్, శివకుమార్ తదితరులు పాల్గొన్నారు. రోడ్డు ప్రక్కలోని రెండు పెద్ద బావులు ఉండడం ద్వారా వీటికి సైడ్ వాల్ ఏర్పాటు చేయాలన్నారు .అదేవిధంగా స్మృతివనంలో జరుగుతున్న కాంపౌండ్ పనులను పరిశీలించారు.



వీరాపురం రోడ్డు పనులను పరిశీలించిన పంచాయతీరాజ్ శాఖ డీ.ఈ. వెంకటేశ్వర్లు

# రేపు ఇరిగేపల్లి పంచాయతీ చింత తోపుల వేలంపాట

**పంచాయతీ కార్యదర్శి మహేష్..**

**అగళి (తెలుగోడు), జనవరి 6:** మండలంలోని ఇరిగేపల్లి గ్రామ పంచాయతీ పరిధిలో 2025-26 సంవత్సరానికి సంబంధించి ప్రభుత్వ ఆధీనంలో ఉన్న చింతచెట్ల ఫలసాయానికి గురువారం బహిరంగ వేలంపాట నిర్వహించనున్నట్లు గ్రామపంచాయతీ సెక్రటరీ మహేష్ తెలిపారు. ఇరిగేపల్లి గ్రామంలోని బస్టాండ్ ఆవరణలో గల కారకట్ట వద్ద పంచాయతీ సర్పంచ్ ఆధ్వర్యంలో ఉదయం 11 గంటల నుండి మధ్యాహ్నం ఒంటిగంట మధ్యలో బహిరంగ వేలంపాట ఉంటుందన్నారు. వేలంలో పాల్గొనేవారు వేలం పాట ప్రారంభానికి ముందుగా రూ.5, 000 ధరావతు పైకం చెల్లించాల్సి ఉంటుందన్నారు. వేలంపాట దక్కించుకున్న వారికి డిపాజిట్ వాపస్ ఇవ్వరన్నారు. మిగతా వారికి వెనక్కి ఇస్తామని తెలిపారు. వేలంపాటలో పాల్గొనేవారు ఆధార్ కార్డులు తీసుకురావాల్సి ఉంటుందన్నారు. వేలం పాట దక్కించుకున్న వారు అదే రోజు సాయంత్రం ఐదు గంటలలోపు పాట పాడిన మొత్తం డబ్బులను చెల్లించాల్సి ఉంటుందని తెలిపారు. ఈ వేలంపాటలో ప్రజలు అత్యధికంగా పాల్గొని పంచాయతీ అభివృద్ధికి పాటుపడాలని అన్నారు.



# పాలకులు మెచ్చిన చెత్తకుప్ప.. బత్తలపల్లి చెరువు!

## స్వచ్ఛ ఆంధ్ర నినాదాలు గోడలకే పరిమితం.. చెరువులో విషం నింపుతున్న యంత్రాంగం ..

**బత్తలపల్లి (తెలుగోడు), జనవరి 6:** గ్రామాలకు మణిహారంగా ఉండాల్సిన చెరువులు అధికారుల నిర్లక్ష్యానికి బలయి డంపింగ్ యార్డులుగా మారుతున్నాయి. బత్తలపల్లి చెరువు విషయంలో స్థానిక యంత్రాంగం వ్యవహరిస్తున్న తీరు చెప్పేవి శ్రీరంగనీతులు.. చేసేవి అప్రస్తుత పనులు అన్న చంద్రంగా ఉంది. పదే పదే వార్తాపత్రికల్లో కథనాలు వస్తున్న, గ్రామస్తులు నెత్తినోరు బాదుకుంటున్న, అధికారులలో చలనం లేకపోవడం గమనార్హం. ప్రభుత్వం స్వర్ణాంధ్ర, స్వచ్ఛ్ ఆంధ్ర అంటూ కోట్ల రూపాయలు ఖర్చు చేసి ప్రచారం చేస్తుంది. కానీ బత్తలపల్లి లో మాత్రం పరిస్థితి ఇందుకు భిన్నంగా ఉంది.వీధుల్లో సేకరించిన చెత్తను శాస్త్రీయంగా నిర్వీర్యం



చెత్తాచెదారాలతో నిండిన బత్తలపల్లి చెరువు



చెత్తాచెదారాలతో నిండిన బత్తలపల్లి చెరువు

చేయాల్సింది పోయి, నేరుగా చెరువు గర్భంలోకి కుమ్మరించడం ఏ రకమైన అభివృద్ధి అని గ్రామస్తుల ప్రశ్నిస్తున్నారు. ప్లాస్టిక్ వ్యర్థాలు, గాజు సీసాలు, కుళ్ళిన పదార్థాలతో కలుషితంగా మారుతుంది. చెరువు నీటిని నమ్ముకున్న పశువులకు, పక్షలకు ఈ కాలుష్యం మృత్యుపాసంలా మారుతుంది. చెరువు కలుషితమైతే బావులు, బోర్లు కూడా పనికిరాకుండా పోయే ప్రమాదం ఉందని చుట్టుప్రక్కల ఉన్న రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. గ్రామాభివృద్ధి అంటే కేవలం సిమెంట్ రోడ్లు వేయడమేనా, సహజసిద్ధమైన జలవనులను కాపాడుకోవడం బాధ్యత కాదా, అని ప్రజలు నిలదీస్తున్నారు. చెత్తకు నిప్పు పెట్టడం వల్ల వచ్చే విషపూరిత పొగతో గాలి కూడా కలుషితమవుతొందని, చెరువులో చెత్త వేయడాన్ని వెంటనే నిలిపివేసి, ఇప్పటికే పేరుకుపోయిన వ్యర్థాలను తొలగించి చెరువును శుభ్రం చేసి,వెంటనే డంపింగ్ యార్డ్ కోసం ప్రత్యామ్నాయ స్థలాన్ని కేటాయించి, బత్తలపల్లి చెరువును కాపాడి, ప్రజల ఆరోగ్యంతో ఆటలాడటం ఆపాలని గ్రామస్తులు విజ్ఞప్తి చేస్తున్నారు.

# మండల రాజకీయాల్లో పెనుమార్పులు..

## 8న కాషాయతీర్థం పుచ్చుకోనున్న కీలక నేతలు ..

**బత్తలపల్లి (తెలుగోడు), జనవరి 6 :** మండలంలో భారతీయ జనతా పార్టీ బలోపేతం దిశగా అడుగులు పడుతున్నాయి. మండలంలోని పలువురు కీలక నేతలు తమ అనుచరులతో కలిసి భారీ సంఖ్యలో బిజెపిలో చేరనున్నట్లు ప్రకటించారు. ఎం. చెర్లోపల్లికి చెందిన సింగిల్ విండో మాజీ అధ్యక్షులు కేసనపల్లి వెంకటచౌదరి, నలబోయినపల్లికి చెందిన మాజీ వైస్ ఎంపీపీ వెంకటేశ్వర రెడ్డి తమ కార్యకర్తలతో కలిసి కాషాయ కండువా కప్పుకోనున్నట్టు ప్రకటించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ప్రధాని మోదీ నాయకత్వంలో నవభారత నిర్మాణంలో భాగస్వాములు కావడానికే తాము ఈ నిర్ణయం తీసుకున్నట్లు తెలిపారు . ఈనెల 8వ తేదీన బత్తలపల్లి ఎమ్మార్వో ఆఫీస్ నుండి భారీ బైక్ ర్యాలీ నిర్వహించి, ఆర్కే కళ్యాణ మండపంలో కాషాయ జెండా ఆధ్వర్యంలో జరిగే కార్యక్రమం లో చేరనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా భారతీయ జనతా పార్టీ రాష్ట్ర కార్యదర్శి సంధి రెడ్డి శ్రీనివాస్, జిల్లా అధ్యక్షులు జిఎం శేఖర్, మంత్రి నియోజవర్గ ఇన్చార్జ్ హరీష్ బాబు




కాషాయ కండువా కప్పుకోనున్న నేతలు

సమక్షంలో కాషాయ కండువా కప్పుకోనున్నట్లు తెలిపారు. కావున పార్టీ శ్రేణులు, కార్యకర్తలు, అభిమానులు అధిక సంఖ్యలో పాల్గొని ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయవలసిందిగా విజ్ఞప్తి చేశారు.

# వ్యాధి నిరోధక టీకాలు తప్పనిసరి

## జిల్లా వ్యాధి నిరోధక టీకాల అధికారి డాక్టర్ సురేష్ బాబు..

**పుట్టపర్తి (తెలుగోడు), జనవరి 6:** అప్పుడే పుట్టిన బిడ్డ మొదలుకొని ఏడాది వయసు వచ్చేవరకు వారికి అవసరమైన వ్యాధి నిరోధక టీకాలు తప్పనిసరిగా ఇవ్వాలని జిల్లా వ్యాధి నిరోధక టీకాల అధికారి డాక్టర్ సురేష్ బాబు పేర్కొన్నారు. మంగళవారం మండలంలోని వెంగళమ్మ చెరువు ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఆశా డే నిర్వహించారు. ఈ కార్యక్రమానికి హాజరైన డాక్టర్ సురేష్ బాబు మాట్లాడుతూ ఏడాది వయసులోపు ఉన్న పిల్లలకు ఇవ్వాల్సిన టీకాల విషయంలో నిర్లక్ష్యం వహించకుండా ఆశా వర్కర్లు గ్రామాల్లో అవగాహన



రికార్డులు తనిఖీ చేస్తున్న డాక్టర్ కే.సురేష్



ఆషాడే కార్యక్రమంలో మాట్లాడుతున్న అధికారులు

పెంచాలన్నారు. సంక్రమిత, అసంక్రమిత వ్యాధుల సర్వే సక్రమంగా నిర్వహించి ఎప్పటికప్పుడు ఆన్లైన్లో పొందుపరచాలన్నారు. క్షయ వ్యాధి లక్షణాలతో ఉన్న వ్యక్తులను గుర్తించి వారికి గల్ల పరీక్ష చేయించి వ్యాధి నిర్ధారణ చేయాలన్నారు. క్షయ వ్యాధిగ్రస్తులకు అవసరమైన చికిత్సలు అందజేస్తే వ్యాధి వ్యాప్తిని అరికట్టే అవకాశం ఉందన్నారు. అదేవిధంగా ఆ వ్యాధి ఇతరులకు సోకకుండా కాపాడవచ్చు అన్నారు. నిర్లక్ష్యం వహించకుండా వైద్య ఆరోగ్యశాఖ మార్గదర్శకాల మేరకు కుష్టు వ్యాధి సర్వే సక్రమంగా నిర్వహించాలన్నారు. ముఖ్యంగా పల్స్ పోలియో కార్యక్రమాన్ని సమర్థవంతంగా నిర్వహించారని వైద్యాధికారి, పర్యవేక్షకులు, ఆశా వర్కర్లను ఆయన అభినందించారు. ఈ కార్యక్రమంలో వైద్యాధికారి నివేదిత, సామాజిక ఆరోగ్య అధికారులు పార్వతి, పొరకల వన్నప్ప, హెల్త్ ఎడ్యుకేటర్ లక్ష్మ తదితర సిబ్బంది పాల్గొన్నారు..

# తనకల్లు అటవీ ప్రాంతానికి రక్షణగా ఫైర్ లైన్స్ ఏర్పాటు

## ప్రత్యేక చర్యలతో మంటలను నివారిస్తున్న అటవీ అధికారులు..

**తనకల్లు (తెలుగోడు), జనవరి 6:** కదిరి డివిజన్లోని వివిధ ఫారెస్ట్ బీట్లలో రెవిన్యూ పొలాలు, గుట్టల నుండ అడవిలోకి మంటలు వ్యాపించకుండా ముందు జాగ్రత్త చర్యగా ఫైర్ లైన్స్ ఏర్పాటు చేయడం ఎంతో ఉపయోగకరమని పర్యావరణవేత్త భాస్కర్ నాయుడు తెలియజేశారు. ఇలాంటి జాగ్రత్తలు గతంలో ఎప్పుడు తీసుకోలేదన్నారు. జిల్లా అటవీ అధికారి మరియు సిబ్బంది ప్రజల సహకారంతో అడవులను రక్షంచడానికి శక్తివంచన లేకుండా కృషి చేస్తున్నారన్నారు. అందుకు అటవీ పరిసర ప్రాంతాలలోని రైతులు యువకులు సహకరించి సహజ వనరులైన అడవులను కాపాడుకోకపోతే ఆహారం ఆక్సిజన్ వర్షాలు తగ్గిపోయి ఆ ప్రాంత ప్రజలు కరువు బారిన పడతారని గుర్తుచేయాలని భాస్కర్ నాయుడు తెలియజేశారు . ఈ



అటవీ ప్రాంతాల్లో మంటలు ఆర్పుతున్న సిబ్బంది

సందర్భంగా అటవీ సిబ్బంది చేస్తున్న పనికి హర్షం వ్యక్తం చేశారు

# బంక్‌లోకి దూసుకెళ్లిన కారు



బంక్‌లోకి దూసుకెళ్లిన కారు

**రోళ్ల (తెలుగోడు), జనవరి 6 :** మండల పరిధిలోని హెుట్టే బెట్ట పంచాయతీ సమీపంలో కర్ణాటక రాష్ట్రం లక్ష్మపురం గేట్ వద్ద ఉన్న నీలకంఠాపురం భారత్ పెట్రోల్ ఎదురుగా 544ఈ జాతీయ రహదారి పక్కన ఉన్న ఓ బంక్ లోకి రొళ్ల వైపు నుంచి వేగంగా వస్తున్నా కారు దూసుళ్లింది.. కారులో కడప చెందిన ఇద్దరు వ్యక్తులు ఉన్నట్లు తెలుస్తోంది ఇద్దరికి తీవ్ర గాయాలు అయినట్లు తెలిసింది. కర్ణాటక రాష్ట్రం మీడిగేసి పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు..



ధ్వంసమైన బంక్



విద్యార్థులతో మాట్లాడుతున్న ఎంఈఓ -2 చంద్రశేఖర్ నాయుడు

# ప్రభుత్వ బిసి బాలుర వసతి గృహం ఆకస్మిక తనిఖీ

**ఎంఈఓ -2 చంద్రశేఖర్ నాయుడు..**

**అగళి (తెలుగోడు), జనవరి 6 :** మండల కేంద్రంలోని బీసీ బాలల వసతి గృహాన్ని ఎంఈఓ -2 చంద్రశేఖర్ నాయుడు మంగళవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఇందులో భాగంగా రాగిజావ, ఆహార పదార్థాలు ఎగ్ కరి,ఫలావు, మొదలైన వాటిని పరిశీలించి, భోజనం గురించి పిల్లలతో మాట్లాడి వివరంగా తెలుసుకున్నారు. కోడిగుడ్ల నాణ్యత గురించి తెలుసుకున్నారు.లోపాలున్న వాటిని సరిచేసుకోవాలని ఆదేశించారు.వంటగది డైనింగ్ హాలు పరిశుభ్రత తదితర వాటిని పరిశీలించారు.స్టాక్ రిజిస్టర్ ను పరిశీలించారు.పిల్లలకు అందించే ఆహార నాణ్యతను తనిఖీ చేశారు.విద్యార్థుల సాధక బాధకాలను అడిగి తెలుసుకున్నారు.ఈ కార్యక్రమం లో ఎంఈఓ 2 చంద్రశేఖర్ నాయుడు,వసతి గృహ సిబ్బంది, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# కేంద్ర ప్రభుత్వ వికసిత్ గ్యారెంటీ చట్టం గ్రామీణ రైతులు, రైతు కూలీలకు ఎంతో ఉపయోగం

**బిజెపి నేత ఎస్.చంద్రశేఖర్..**



**అగళి (తెలుగోడు), జనవరి 6:** కేంద్ర ప్రభుత్వం కొత్తగా ప్రవేశపెట్టిన వికసిత్ గ్యారెంటీ గ్రామీణ ఉపాధి చట్టం గ్రామీణ ప్రాంత రైతులకు రైతు కూలీలకు ఎంతో మేలు చేకూరుస్తుందని భారతీయ జనతా పార్టీ రాష్ట్ర నాయకులు , సింగిల్ విండో డైరెక్టర్ ఎస్. చంద్రశేఖర్ తెలిపారు. కొత్తగా చట్టం ద్వారా గ్రామీణ కూలీలకు కల్పించే గ్రామీణ ఉపాధి వంద రోజులు పనిని 125 రోజులు పెంచారన్నారు. పనులు చేసిన తర్వాత 15 రోజులకే వేతనాలు చెల్లించే విధంగా చట్టబద్ధమైన నిబంధనలను కేంద్ర ప్రభుత్వం తీసుకురావడం ద్వారా కూలీలకు కేంద్ర ప్రభుత్వం ఆర్థిక భద్రత కల్పించిందన్నారు. గ్రామీణ ప్రాంతాలలో అవసరమైన పనులు అభివృద్ధి కార్యకలాపాల రూపకల్పన ద్వారా గ్రామ పంచాయతీలో గ్రామ సభల ద్వారా నిర్ణయించుకునే అధికారం పంచాయతీలకు ఈ చట్టం ద్వారా తీసుకువచ్చిందన్నారు. ఇక కేవలం గుంతలు తీయడమే కాకుండా గ్రామ అవసరాలకు అనుగుణంగా వివిధ రకాల పనులు చేపట్టేందుకు అవకాశం కల్పించిందన్నారు. రైతులకు అవసరమైన సమయంలో కూలీల కొరత ఏర్పడకుండా ఉండేందుకు పంట పనులను ఎక్కువగా ఉన్న కాలంలో 60 రోజుల విరామాన్ని ఈ చట్టంలో పొందుపరిచారని వివరించారు. రైతులు మరియు కూలీలు మధ్య సమతుల్యతను కాపాడే కీలక నిర్ణయం తీసుకుందని తెలిపారు ముఖ్యంగా రైతు కూలీలకు 125 రోజులు ఉపాధి కల్పించచిందన్నారు. దీనిపై రైతులు సంతోషం వ్యక్తం ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ, కేంద్ర వ్యవసాయ శాఖ మాత్యులు శివరాజ్ సింగ్ చౌహన్, ముఖ్యమంత్రి చంద్రబాబు, ఉపముఖ్యమంత్రి పవన్ కల్యాణ్‌కి కృతజ్ఞతలు తెలిపారన్నారు. అయితే ఈ మంచి చట్టంపై ప్రజలను తప్పుదోవ పట్టించే విధంగా ప్రతిపక్షలు నిరాధార ఆరోపణలు చేస్తున్నాయన్నారు. వారి మాటలను ప్రజలు నమ్మి మోసపోవద్దని తెలిపారు. ప్రజలలో ఆదరణ లేని ప్రతిపక్షలు ఏదో ఒక అంశాన్ని వక్రీకరించి ప్రజలను అమాయకులను చేసి వాడుకోవాలని అనుకుంటున్నారని విమర్శించారు.ఈ కొత్త చట్టంపై గ్రామాల్లోనూ గ్రామ సభల ద్వారా కమిటీలను ఏర్పాటు చేసుకుని ప్రజలకు అవగాహన కల్పిస్తున్నామని ఈ సందర్భంగా చంద్రశేఖర్ తెలిపారు.

# కెజిబివి ఆకస్మిక తనిఖీ

**ఎంఈఓ సిఎస్ నాయుడు..**

**అగళి (తెలుగోడు), జనవరి 6:** మండలం కేంద్రంలోని కస్తూరిబా గాంధీ విద్యాలయాన్ని ఎంఇఓ చంద్రశేఖర్ నాయుడు మంగళవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా పలు రికార్డులను పరిశీలించారు. ఉపాధ్యాయులు, విద్యార్థులు హాజరు రిజిస్టర్లను పరిశీలించారు. ఉపాధ్యాయులకు పలు సలహాలు సూచనలు ఇచ్చారు.విద్యార్థులకు గుణత్మాకమైన విద్యను అందించాలన్నారు. విద్యార్థులకు మెనూ ప్రకారం భోజనాలు వడ్డించాలని తెలియజేశారు.అనంతరం క్లాస్ రూమ్ లో కి వెళ్లి విద్యార్థులను ఆప్యాయంగా పలకరిస్తూ చదువు పట్ల ఆరా తీశారు.



విద్యార్థుల చదువుపై ఆరాతీస్తున్న ఎంఇఓ -2 చంద్రశేఖర్ నాయుడు




విద్యార్థుల చదువుపై ఆరాతీస్తున్న ఎంఇఓ -2 చంద్రశేఖర్ నాయుడు

# ఘనంగా సంకష్టహర చతుర్థి వ్రతం

**అమరాపురం (తెలుగోడు) జనవరి 6:** అమరాపురంలోని అతి పురాతనమైన శ్రీ విద్యాగణపతి దేవస్థానంలో సంకష్టహర చతుర్థి వ్రతం ప్రధాన అర్చకులు హరీష్ బట్టర్ నిర్వహించారు. విద్యా గణపతికి వివిధ రకాల పూజలు నిర్వహించి, పూలతో అలంకరణ చేసి మహా మంగళహారతి ఇచ్చారు. భక్తులకు తీర్థప్రసాదాలు అందజేశారు. ప్రధాన అర్చకులు హరీష్ బట్టర్ మాట్లాడుతూ సంకష్టహర చతుర్థి వ్రతం అంటే మన కష్టాలను పరిహరించే వినాయకుని వ్రతం అని అన్నారు. భక్తులు ఉదయాన్నే తలస్నానం చేసుకొని కఠినమైన ఉపవాస దీక్షతో ఆ రోజంతా గడిపి సాయంకాలం సంకష్ట హర చతుర్థి వ్రతాన్ని నిర్వహించి చంద్రదర్శనం అయిన తర్వాత భోజనాన్ని ప్రసాదంగా స్వీకరిసారన్నారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని స్వామివారి కృపకు పాత్రులైనారు. చుట్టుపక్కల గ్రామాల నుండి భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని విద్యా గణపతికి పూజలు నిర్వహించారు.



శ్రీ విద్యా గణపతికి పూలతో అలంకరణ

# కొత్త తాగునీటి పైపులైన్ ట్రయల్ రన్

**పెద్దకడబూరు (తెలుగోడు), జనవరి 6:**
పెద్దకడబూరు గ్రామంలో ప్రధాన రహదారి వెంబడి గ్రామ సర్పంచ్ రామాంజనేయులు కొత్త తాగునీటి పైపులైన్ పనులు చేపట్టి పూర్తి చేశారు. మంగళవారం కొత్త తాగునీటి పైపులైన్ ట్రైల్ రన్ టెస్టింగ్ చేశారు. కొత్త పైపులైన్ ను గ్రామ సర్పంచ్ రామాంజనేయులు, వైసీపీ మండల కన్వీనర్ రామ్మోహన్ రెడ్డి, పంచాయతీ సెక్రటరీ సాయితేజ పరిశీలించారు. ఈ సర్పంచ్ రామాంజనేయులు మాట్లాడుతూ గ్రామ ప్రజలకు తాగునీరు సరఫరా చేయడమే లక్ష్యంగా గ్రామ పంచాయతీ పని చేస్తుందని తెలిపారు.



కొత్త తాగునీటి పైపులైన్‌ను పరిశీలిస్తున్న దృశ్యం
తాగునీటి సరఫరా వాలును పరిశీలిస్తున్న దృశ్యం

# మన భూమి అది మన హక్కు

### ఎమ్మెల్యే శ్రీమతి పల్లె సింధూర రెడ్డి ..

**ఓడి చెరువు (తెలుగోడు), జనవరి 6:**
మన ఆస్తి అది మన హక్కు కల్పించే ఉద్దేశ్యంతో కూటమి ప్రభుత్వం గ్రామాల్లో రీ సర్వే చేయించి ప్రభుత్వ రాజముద్ర కలిగిన పట్టాదారు పాసుపుస్తకాలు పంపిణీ చేస్తోందని పుట్టపర్తి నియోజకవర్గ ఎమ్మెల్యే శ్రీమతి పల్లె సింధూర రెడ్డి పేర్కొన్నారు. ఓడి చెరువు మండలం కుసుమవారి పల్లి గ్రామంలో రాజముద్ర కలిగిన పట్టాదారు పాసుపుస్తకాలను ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి చేతుల మీదుగా 68 మంది రైతులకు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి మాట్లాడుతూ ,రైతుల భూముల భద్రత కోసమే ప్రభుత్వ రాజముద్ర కలిగిన పట్టాదారు పాసుపుస్తకాలను అందిస్తోందని తెలిపారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాగానే జగన్ ప్రభుత్వ హయాంలో తీసుకొచ్చిన ల్యాండ్ టైటిల్ యాక్ట్ రద్దు చేసి ప్రజల ఆస్తులకు భద్రత కల్పించిన ఘనత సీఎం చంద్రబాబు కు దక్కుతుందని తెలిపారు. ఒకవేళ పొరబాటున జగన్ మళ్ళీ అధికారంలోకి వచ్చి ఉండుంటే మన ఆస్తులన్నీ తాకట్టేలో ఉండేవని పేర్కొన్నారు.
వైసీపీ తెచ్చిన ల్యాండ్ టైటిల్ యాక్ట్ తో రైతులకు తీవ్ర నష్టం కలుగుతుందని భావించిన ముఖ్యమంత్రి చంద్రబాబు అధికారంలోకి రాగానే ఈ చట్టాన్ని రద్దుచేస్తూ రెండవ సంతకం చేశారని గుర్తు చేశారు.ప్రభుత్వం అన్ని వర్గాల అభ్యున్నతి కోట్లాది రూపాయలు ఖర్చు చేస్తోందని తెలిపారు. ప్రజల భాగస్వామంతో పుట్టపర్తిని నియోజవర్గాన్ని రాష్ట్రంలోనే అత్యుత్తమ స్థాయిలో తీర్చిదిద్దుతానని ఎంఎల్ఏ పల్లె సింధూర రెడ్డి స్పష్టం చేశారు. అనంతరం ప్రజల నుంచి అర్జీలు స్వీకరించారు. ఈ కార్యక్రమంలో కొత్తచెరువు మార్కెట్ యార్డ్ చైర్మన్ పూల శివప్రసాద్, కూటమి పార్టీల నాయకులు మండల టీడీపీ కన్వీనర్ శెట్టివారి జయచంద్ర, మాజీ జెడ్పీటీసీ పిట్టా ఓబుల్ రెడ్డి, సహకార సొసైటీ అధ్యక్షులు తుమ్మల మహబూబ్ బాషా, మండల చెరువు సంఘం అధ్యక్షుడు బొడ్డు జయన్న ,మార్కెట్ యార్డ్ పాలకవర్గ సభ్యులు నిజాం , కంచి సురేష్, బిజెపి నాయకులు శరత్ కుమార్ రెడ్డి, ఎంపీటీసీ శ్రీనివాసులు ,జనసేన నాయకులు మేకల ఈశ్వర్ , టీడీపీ నాయకులు పొగాకు షపి,అల్లబకాష్,పొగాకు జాకీర్ ,రఘురామి రెడ్డి ,జయరామి రెడ్డి , ఎద్దుల నరసింహారెడ్డి ,గంగిరెడ్డి ,ఎస్టీ సెల్ నాయకుడు శ్రీనివాస్ నాయక్,కూటమి పార్టీల ప్రజా ప్రతినిధులు,నాయకులు కార్యకర్తలు అభిమానులు తదితరులు పాల్గొన్నారు.




మాట్లాడుతున్న ఎంపీటీసీ మల్లికార్జున

# వైసిపి నాయకులే నన్ను కిడ్నాప్ చేశారు

### టిడిపి ఎంపీటీసీని,
### వైసిపి నుండి నాలుగు నెలల క్రితం బయటకు వచ్చా..
### నా మద్దతు టిడిపికే..
### మా నాయకుడు ఎమ్మెల్యే కాకర్ల సురేష్...
### ఎంపీటీసీ మల్లికార్జున సంచలన వ్యాఖ్యలు..

**ఉదయగిరి/వింజమూరు (తెలుగోడు), జనవరి 6:**
నతనను ఎవరూ తీసుకువెళ్లలేదని, ఇంటి వద్ద క్షమంగా ఉన్నానని ఊటుకూరు ఎంపీటీసీ సభ్యులు గవ్వల మల్లికార్జున పేర్కొన్నారు. మంగళవారం నాడు వింజమూరులోనే తెలుగుదేశం ప్రధాన పార్టీ కార్యాలయంలో, ఎంపీపీ హైమావతి, ఎంపీటీసీ సభ్యులతో కలిసి విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా గవ్వల మల్లికార్జున మాట్లాడుతూ గత వారం రోజుల క్రితం ఎమ్మెల్యే కాకర్ల సురేష్ ను పార్టీ కార్యాలయంలో కలిసి మా గ్రామమైన త్ర్కళ్ళపాడు వెళుతున్న క్రమంలో ఊటుకూరు సమీపంలో నన్ను కొంతమంది వైసీపీ నాయకులు అటకాయించి, తీసుకువెళ్లారని, నా ద్విచక్ర వాహనం కూడా అక్కడే వదలడం జరిగిందని, వింజమూరు ఎంపీపీ ఎన్నిక నేపథ్యంలో ఈ కిడ్నాప్ జరిగినట్లు నేను గ్రహించానని, అప్పటినుండి మా కుటుంబ సభ్యులు అన్నదమ్ములు ఆందోళనతో ఉన్నారని, ఈ విషయం తెలుసుకున్న టిడిపి సీనియర్ నాయకులు వనిపెంట సుబ్బారెడ్డి వింజమూరు పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేయడం జరిగిందని, అప్పటినుండి పోలీసులు గాలిస్తున్నారని, ఎంపీపీ ఎన్నిక నేపద్యంలో సోమవారం నాడు 5వ తేదీ నన్ను ప్రత్యేక వాహనంలో వైసిపి నాయకులు తీసుకురావడం జరిగిందని, వారి బందీ లో ఉన్న నన్ను తహసిల్దార్ కార్యాలయము గేటు సమీపంలో మా అన్నదమ్ములు వచ్చి నన్ను తీసుకువెళ్లారే తప్ప నన్ను ఎవరు కిడ్నాప్ చేయలేదని, నన్ను తీసుకువెళుతున్న క్రమంలో, ఎంపీటీసీ సభ్యులు పల్లాల కొండారెడ్డి పెద్దగా కేకలు వేయడంతో, అక్కడే ఉన్న మీడియా వీడియోను తీసి వైరల్ చేసిందని, నేను భయపడి ఓటింగ్ లో పాల్గొనకుండా ఇంటికి వెళ్లడం జరిగిందన్నారు. నేను వైసీపీ పార్టీ తరపున ఎంపీటీసీగా గెలిచినప్పటికీ, నాకు తగిన ప్రాధాన్యత గుర్తింపు ఇవ్వని నేపథ్యంలో, కూటమి ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధి సంక్షమ పథకాలకు, ఎమ్మెల్యే కాకర్ల సురేష్ చేస్తున్న ప్రజాసేవకు ఆకర్షితుడై, ఊటుకూరు అభివృద్ధిని దృష్టిలో ఉంచుకొని గత సంవత్సరం సెప్టెంబర్ 13వ తేదీన ఎమ్మెల్యే కాకర్ల సురేష్ సమక్షంలో తెలుగుదేశం ప్రధాన పార్టీ కార్యాలయంలో, మండల కన్వీనర్ గూడా నరసారెడ్డి, సీనియర్ నాయకులు వనిపెంట సుబ్బారెడ్డి ఆధ్వర్యంలో తెలుగుదేశం పార్టీలో చేరానన్నారు. ఆనాటి నుండి నేటి వరకు తెలుగుదేశం పార్టీలోనే కొనసాగుతూ ఊటుకూరు ప్రాంత అభివృద్ధికి కృషి చేస్తున్నట్లు తెలిపారు. ఎంపీపీ హైమావతి ఆధ్వర్యంలో ఊటుకూరు అభివృద్ధి చేసేందుకు కృషి చేస్తానని తెలిపారు. ఇందులో ఎలాంటి ప్రలోభాలు లేవని, మీడియాలో జరుగుతున్న ప్రచారాన్ని చూసి స్వయంగా మా ఎంపీటీసీ సభ్యులు ఎంపీపీ హైమావతి , స్థానిక నాయకులతో, కలిసి విలేకరుల సమావేశం ఏర్పాటు చేసినట్లు తెలిపారు.అంతకుముందు ఎంపీపీ హైమావతి కి శుభాకాంక్షలు తెలియజేశారు. మండలాన్ని అభివృద్ధి పదంలో నడిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ గూడా నరసారెడ్డి, ఎంపీపీ వనిపెంట హైమావతి, మండల ఉపాధ్యక్షులు ఆనంగి రమణయ్య, బసిరెడ్డి సుమలత, ఎంపీటీసీ సభ్యులు, కాటం ప్రసన్న, సాధం మౌనిక, పల్లా పురుషోత్తం, సీనియర్ నాయకులు వనిపెంట సుబ్బారెడ్డి, అంకి పెద్దన్న, పట్టణ అధ్యక్షులు గురజాల గోపి, సొసైటీ డైరెక్టర్ కోడూరు నాగిరెడ్డి, క్లస్టర్ ఇంచార్జ్ చేబ్రోలు వసంతరావు, మండల ప్రధాన కార్యదర్శి చల్లా శ్రీనివాసుల యాదవ్, కే శ్రీనివాసులు నాయుడు, గవ్వల సుందరయ్య, గవ్వల రాము, తదితరులు పాల్గొన్నారు.



పెద్దకడబూరులో సామాజిక తనిఖీ ప్రజా వేదిక జరుగుతున్న దృశ్యం

# ఉపాధి హామీపై సామాజిక తనిఖీ ప్రజా వేదిక

### రూ. 1.40 లక్షలు రికవరీకి ఆదేశం..
### కొండను తవ్వి ఎలుకను పట్టిన చందంగా అధికారులు తీరు ..

**పెద్దకడబూరు (తెలుగోడు), జనవరి 6:**
పెద్దకడబూరు గ్రామంలోని మండల పరిషత్ కార్యాలయం ఆవరణలో ఎంపీడీవో ప్రభావతి దేవి అధ్యక్షతన డ్వామా అడిషనల్ పీడీ మాధవీ లత ఆధ్వర్యంలో మంగళవారం ఉపాధి హామీ పథకంపై సామాజిక తనిఖీ ప్రజా వేదిక కార్యక్రమం నిర్వహించారు. మండల పరిధిలోని వివిధ గ్రామాల్లో ఉపాధి హామీ పథకంలో జరిగిన అవకతవకలకు సంబంధించి రూ. 1,40,155 రికవరీకి డ్వామా అడిషనల్ పీడీ మాధవీ లత ఆదేశించారు. అయితే కొండను తవ్వి ఎలుకను పట్టిన చందంగా సామాజిక తనిఖీ బృందం పని తీరు ఉందని పలువురు మేధావులు మెదవి విరిచారు. పెద్దకడబూరు మండలంలో 2024 - 25 ఆర్థిక సంవత్సరానికి సంబంధించి రూ. 9.38 కోట్ల చేపట్టిన 990 పనులకు సంబంధించి సామాజిక తనిఖీ నిర్వహించారు. అయితే సామాజిక తనిఖీ బృందం 9.38 కోట్ల రూపాయల ఖర్చుపై విచారణ చేసి కేవలం 0.06 శాతం అనగా 1,40,155 రూపాయలు మాత్రమే అవినీతి జరిగినట్లు తేల్చి రికవరీకి ఆదేశించడంపై అందరూ ముక్కున వేలు వేసుకున్నారు. సామాజిక తనిఖీ బృందం ఆయా గ్రామాలలో పర్యటించి 990 పనులను పరిశీలించి అందులో జరిగిన అవినీతి అక్రమాలను వెలికి తీసి రూ. 93,557 రికవరీకి, రూ. 46,598 పెనాల్టీ విధిస్తూ డ్వామా ప్రాజెక్టు అడిషనల్ పీడీ మాధవీ లత ఆదేశించారు. ఇందులో భాగంగా హెచ్ మురవణిలో రూ. 11801, బసలదొడ్డిలో 11297, దొడ్డిమేకలలో 2500, పెద్దకడబూరులో 5495, కంబళదిన్నెలో 14666, తారాపురంలో 4098 రూపాయలు



సామాజిక తనిఖీ ప్రజా వేదికకు హాజరైన జిల్లా అధికారులు

రికవరీకి ఆదేశించారు.
అలాగే గవిగట్టులో 1500, బాపులదొడ్డిలో 20,968, మేకడోణలో 2000, హనుమాపురంలో 6098, పీకలబెట్టలో 11,100, కల్లుకుంటలో 7,251, నౌలేకల్ లో 6781, ముచ్చిగిరిలో 500, జాలవాడిలో 9300 రూపాయలు రికవరీకి ఆదేశించారు. నాగలాపురంలో 2500, చిన్నతుంబళంలో 16800, గంగులపాడు 3000, కంబదహాల్ లో 2500 రూపాయలు అవినీతి తేలినట్లు ప్రకటించారు. రికవరీ మొత్తాన్ని వారంలోపు చెల్లించాలని అడిషనల్ పీడీ ఫీల్డ్ అసిస్టెంట్లను, టెక్నికల్ అసిస్టెంట్లను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో జిల్లా విజిలెన్స్ అధికారి షకీల బేగం, అబుడ్స్ పర్సన్ రాయసం సురేంద్ర కుమార్, ఏపీడీ లోకేశ్వర్ , ఏపీఓ చంద్రశేఖర్, ఈసీ ఖాదర్ బాషా, ఎస్ఆర్పీ రాజు, డీఆర్పీ నాగరాజు, ఆయా గ్రామాల టెక్నికల్ అసిస్టెంట్లు, ఫీల్డ్ అసిస్టెంట్లు తదితరులు పాల్గొన్నారు.



సామాజిక తనిఖీ ప్రజా వేదికకు హాజరైన అధికారులు, ప్రజలు

# బాల్య వివాహ రహిత గ్రామాలుగా తీర్చిదిద్దాం

### ఐసీడీఎస్ సూపర్‌వైజర్ విజయ కుమారి..

**పెద్దకడబూరు (తెలుగోడు), జనవరి 6:**
బాల్య వివాహ రహిత గ్రామాలుగా తీర్చిదిద్దామని ఐసీడీఎస్ సూపర్ వైజర్ విజయ కుమారి స్పష్టం చేశారు. మంగళవారం పెద్దకడబూరు మండల పరిధిలోని జాలవాడి గ్రామంలో అంగన్వాడీ కేంద్రంలో బాల్య వివాహాలు - ఎదురయ్యే అనర్థాలపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా బాల్య వివాహాలకు వ్యతిరేకంగా ప్రతిజ్ఞ చేయించారు. ఈ ఐసీడీఎస్ సూపర్ వైజర్ విజయ కుమారి మాట్లాడుతూ బాల్య వివాహాలు ఒక సాంఘిక దురాచారం మరియు నేరమని తెలిపారు. బాల్య వివాహాలు బాలికల విద్య, రక్షణ, ఆరోగ్యం మరియు అభివృద్ధికి ఆటంకమే కాకుండా వారి కలలను సాకారం చేసుకునే అవకాశాలను దూరం చేస్తుందన్నారు.



అవగాహన సదస్సులో మాట్లాడుతున్న
ఐసీడీఎస్ సూపర్ వైజర్ విజయ కుమారి




బాల్య వివాహాల నిర్మూలనకు ప్రతిజ్ఞ చేయిస్తున్న దృశ్యం

బాల్య వివాహాలకు వ్యతిరేకంగా సాధ్యమైన ప్రతి ప్రయత్నం చేయాలని సూచించారు. గ్రామాల్లో మరియు సమాజంలో బాల్య వివాహాలు జరగకుండా చూడాలన్నారు. బాలల విద్య మరియు భద్రత కోసం గళాన్ని వినిపించాలని, బాల్య వివాహ రహిత గ్రామాల సాకారానికి మద్దతు ఇవ్వాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ కార్యకర్తలు, ఆయాలు పాల్గొన్నారు.

# హొటేబెట్ట ఎంపీపీ పాఠశాల తనిఖీ

### ఎంఇఓ శ్రీధర్ ..

**రోళ్ల (తెలుగోడు), జనవరి 6 :**
మండల పరిధిలోని హొటేబెట్ట ఎంపీపీఎస్ పాఠశాలను మంగళవారం ఎంఇఓ శ్రీధర్ సందర్శించారు. ఎఫ్ఎ 3 ఎగ్జామ్స్‌ను పరిశీలించారు. ఉపాధ్యాయులంతా ఎఫ్ఎ 3 ఎగ్జామ్స్ పూర్తి అయిన తర్వాత వాటిని కరెక్షన్ చేసి రిజిస్టర్ లో హోలిస్టిక్ కార్డ్స్ లో ఆన్లైన్లో మార్క్స్ నమోదు చేయాలని సూచించారు. ప్రతి పాఠశాలలోనూ ఎఫ్ ఎల్ ఎన్ 75 రోజుల కార్యక్రమం తప్పనిసరిగా అమలుపరచాలని తెలియజేశారు. అదేవిధంగా టి ఐ ఎస్ సూ మెజర్మెంట్ ,చిక్కి, రైస్ ,ఎగ్ ఇండెంట్లు అన్ని తప్పనిసరిగా ఈనెల 9 లోపు



స్పెషల్ క్లాస్‌లను పరిశీలిస్తున్న ఎంఇఓ శ్రీధర్




విద్యార్థుల చదువులను పరిశీలిస్తున్న ఎంఇఓ శ్రీధర్

పూర్తి చేయాలని తెలియజేశారు. అలా చేయకపోతే మరల సంబంధిత హెడ్మాస్టర్ సెలవులలో ఆఫీస్ కి రావాల్సి ఉంటుంది కావున అందరూ తప్పనిసరిగా చేయవలసిన పనులన్నీ 9వ తారీకు లోపు పూర్తి చేయవలసిందిగా ఎంఈఓ సూచించారు. అదేవిదంగా జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో వంద రోజుల ప్రణాళిక లో భాగంగా పదవతరగతి విద్యార్థుల స్పెషల్ క్లాస్ లను అయన పరిశీలించారు.



విద్యార్థుల తల్లిదండ్రులతో
మాట్లాడుతున్న ఉపాధ్యాయులు

# వంద రోజుల ప్రణాళిక.. విద్యార్థుల ఇళ్ల సందర్శన

**రోళ్ల (తెలుగోడు), జనవరి 6:**
పదవ తరగతి 100రోజుల ప్రణాళికలో భాగంగా స్థానిక జిల్లా పరిషత్ ఉన్నతపాఠశాల ఉపాధ్యాయులు మండలంలోని అగ్రహారం, అగ్రహారం వడ్రహట్టి, మల్లసముద్రం, గ్రామాల్లో మంగళవారం రాత్రి విద్యార్థుల ఇళ్లను సందర్శించారు. వారి తల్లిదండ్రుతో విద్యార్థుల విద్యాభివృద్ధి గురించి చర్చించారు. మార్చి నెలలో పదవతరగతి విద్యార్థులకు పబ్లిక్ పరీక్షలు ఉంటుందని తమ తమ పిల్లలు చదువుల పట్ల శ్రద్ధ కనపరచాలని సూచించారు. ఈ కార్యక్రమం లో ఉపాధ్యాయులు యంజారప్ప, మహాదేవప్ప, చంద్రబాబు, మురళి, చంద్రమౌళి, మురళి, సంతోష్ పాల్గొన్నారు.



జూదరులను అరెస్టు చేసిన పోలీసులు

# ఐదుగురు జూదరుల అరెస్ట్

**రోళ్ల (తెలుగోడు), జనవరి 6 :**
మండల పరిధిలోని జి ఎన్ పాళ్యం గ్రామ పొలిమేరలో ఐదుగురు జూదరులు అరెస్ట్ చేసి వారి నుంచి 52 పేక ముక్కలు 830 రూపాయలు స్వాధీనం చేసుకొనట్లు ఎఎస్ఐ హీదాయాతుల్లా తెలిపారు. పిఎస్ ఎస్ఐ ఉత్తర్వులు మేరకు ఏ.ఎస్ఐ టీ హిదాహితుల్లా సిబ్బంది జిఎన్ పాళ్యంలో పేకాట ఆడుతున్నారని సమాచారంతో పేకాట శిబిరంపై దాడి చేసి జీఎం పాళ్యం గ్రామం చెందిన ఆరు మందిలో ఒకడు పరారీ కాగా ఐదు మందిని అరెస్ట్ చేసి వారి నుండి 52 పేక ముక్కలు మరియు 830 రూపాయలు రూపాయలు స్వాధీనం చేసుకుని 9 (1) గేమింగ్ యాక్ట్ కేసు నమోదు చేసినట్లు ఎ ఎస్ ఐ టి.హీదాయాతుల్లా తెలిపారు.

# శ్రీ మహాగణపతికి సంకష్టహర చతుర్థి వ్రతం

**అమరాపురం (తెలుగోడు), జనవరి 6:**
మండల పరిధిలోని గౌడనకుంట గ్రామంలో వెలసిన శ్రీ కేంచమాంబా దేవి ఆలయ ప్రాంగణంలో శ్రీ మహాగణపతికి మంగళవారం సంకష్టహర చతుర్థి వ్రతం ఘనంగా నిర్వహించారు. ప్రధాన అర్చకులు చిదానంద స్వామి అభిషేకం, కుంకుమార్చన, వివిధ రకాల పూజలు నిర్వహించారు. మహా గణపతికి పూలతో అలంకరణ చేసి మహా మంగళహారతి, తీర్థప్రసాదాలు భక్తులకు ఆలయ కమిటీ ఆధ్వర్యంలో అందజేశారు. చుట్టుపక్కల గ్రామాల భక్తులు, విద్యార్థినీ, విద్యార్థులు, చిన్నారులు, మహా గణపతికి ప్రత్యేకంగా పూజలు నిర్వహించారు.



మహాగణపతికి పూలతో అలంకరణ

# 9న మండల పరిషత్ సర్వసభ్య సమావేశం

**రోళ్ల (తెలుగోడు), జనవరి 6 :**
స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో ఈనెల 9వ తేదీ ఉదయం 11 గంటలకు మండల పరిషత్ సర్వసభ సమావేశం నిర్వహిస్తున్నట్లు ఎంపీడీవో నాగేశ్వర రావు శాస్త్రి తెలిపారు. సర్వసభ్య సమావేశానికి మండల స్థాయి అధికారులు వారి వారి పరిధిలో జరిగిన అభివృద్ధి పనులకు సంబంధించిన నివేదికతో హాజరు కావాలన్నారు. సమావేశానికి జడ్పిటిసి, మార్కెట్ యార్డ్ చైర్మన్, సింగల్ విండో అధ్యక్షులు, ఏపీఐఐసీ డైరెక్టర్ ఎంపీటీసీలు, సర్పంచులు, హాజరుకావాలని కోరారు. ఇందుకు సంబంధించిన సర్కులర్‌ను మండల పరిషత్ అధికారులు ప్రజా ప్రతినిధులకు అందించారు.

# సంక్రాంతి రద్దీ.. 8 వేలకుపైగా ప్రత్యేక బస్సులు

**అమరావతి (తెలుగోడు), జనవరి 6 :**
సంక్రాంతికి సొంతూళ్లకు వెళ్లేవారికి ఏపీఎస్ఆర్టీసీ ప్రత్యేక ఏర్పాట్లు చేసింది. రెగ్యులర్ సర్వీసులకు అదనంగా ప్రత్యేక బస్సులు ఏర్పాటు చేసింది. పలు ప్రాంతాలకు 8,432 ప్రత్యేక బస్సులను ఏర్పాటు చేసినట్లు ఆర్టీసీ అధికారులు తెలిపారు. 71 శాతం బస్సులను ప్రత్యేక సర్వీసులుగా నడపాలని నిర్ణయించింది. హైదరాబాద్, బెంగళూరు, చెన్నైకి 2,432 ప్రత్యేక బస్సులు ఏర్పాటు చేసింది. ప్రత్యేక బస్సుల్లో కూడా సాధారణ ఛార్జీలే వసూలు చేయనున్నట్లు ఆర్టీసీ తెలిపింది.



# కొత్తపు మునిరెడ్డి కేసును కొట్టేసిన హైకోర్టు..

**బద్వేల్ (తెలుగోడు), జనవరి 6::**
అట్లూరు మండల టిడిపి నాయకులు రాష్ట్ర పంచాయతీరాజ్ ఛాంబర్ ఉపాధ్యక్షులు కొత్తపు మునిరెడ్డిపై సిబి సిఐడి పెట్టిన కేసును మంగళవారం హైకోర్టు కొట్టివేసింది. విచారణ అనంతరం నిందితుడిపై మోపిన అభియోగాలు రుజువు కాకపోవడంతో కేసును కొట్టివేసింది.

# నల్లపరెడ్డికి నూతన సంవత్సర శుభాకాంక్షల వెల్లువ

**నెల్లూరు (తెలుగోడు), జనవరి 6:**
మాజీ మంత్రి,వైసీపీ రాష్ట్ర పిఏసి సభ్యులు నల్లపరెడ్డి ప్రసన్నకుమార్ రెడ్డి , వైసీపీ రాష్ట్ర కార్యదర్శి వీరి చలపతిరావు కు కోవూరు నియోజకవర్గంలోని పలు గ్రామాల నుంచి భారీగా తరలివచ్చిన నాయకులు, కార్యకర్తలు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. జనవరి 1వ తేదీ వారు అందుబాటులో లేకపోవడంతో సోమవారం వచ్చిన ప్రజలు,మహిళలు, వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు తదితరులు శుభాకాంక్షలు తెలియజేశారు. శుభాకాంక్షలు తెలిపిన వారికి నల్లపరెడ్డి ప్రసన్నకుమార్ రెడ్డి, వీరి చలపతిరావు ధన్యవాదాలు తెలిపారు.



నల్లపరెడ్డికి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలుపుతున్న వైకాపా నేతలు, కార్యకర్తలు

# భూముల రక్షణ కోసమే ప్రభుత్వ రీ సర్వే

### ఎమ్మెల్యే శ్రీమతి పల్లెసింధూర రెడ్డి, ఆర్డీఓ సువర్ణ

**ఆమదగూరు (తెలుగోడు), జనవరి 6:**
జగన్ పాలనలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఆర్థిక వ్యవస్థను పూర్తిగా సర్వనాశనం చేశారని పుట్టపర్తి నియోజకవర్గ ఎమ్మెల్యే శ్రీమతి పల్లె సింధూర రెడ్డి స్పష్టం చేశారు. భూముల రక్షణ కోసమే ప్రభుత్వ రీ సర్వే చేయించి రాజముద్ర కలిగిన పట్టాదారు పాసుపుస్తకాలను రైతులకు అందిస్తోందని తెలిపారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాగానే 67 లక్షల కుటుంబాలకు 64 వేల కోట్లు ఎన్టీఆర్ భరోసా పెన్షన్లు పంపిణీ చేస్తున్నామన్నారు. తల్లికి వందనం పథకం ద్వారా 67 లక్షల విద్యార్థులకు 10వేల కోట్లు తల్లి ఖాతాలో జమ చేశామని తెలిపారు. అన్నదాత సుఖీభవ పథకం ద్వారా ప్రతి రైతుకు ఏటా రూ.20వేలు మూడు దశల వారీగా కేంద్ర ,రాష్ట్ర ప్రభుత్వాల సహకారంతో రైతుల ఖాతాలో డబ్బులు జమ చేసినట్లు వెల్లడించారు అదేవిధంగా శ్రీ శక్తి పథకం ద్వారా ఆర్టీసీ బస్సుల్లో 2.3 కోట్లు మంది మహిళలు లబ్ధి పొందుతున్నారని తెలిపారు ఒకవైపు రాష్ట్రంలో సంక్షేమం అభివృద్ధి కార్యక్రమాలు కొనసాగిస్తూనే అన్ని గ్రామాల్లో అభివృద్ధి వైపు ప్రభుత్వం అడుగులు వేస్తోందని గుర్తు చేశారు. పుట్టపర్తి నియోజకవర్గం లో 18 మాసాల్లోనే పలు అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టామని ఎమ్మెల్యే బాల సింధూర రెడ్డి ప్రత్యేకంగా గుర్తు చేశారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు సహకారంతో నియోజకవర్గంలో 193 చెరువులతోపాటు రెండు రిజర్వాయర్ల నిర్మాణ పనులు కూడా చేపట్టామని తెలిపారు. నియోజకవర్గంలో ప్రతినెల ఎన్టీఆర్ భరోసా పెన్షన్ల ద్వారా 13500 మంది లబ్ధిదారులకు నెలల 18 కోట్లు చొప్పున ఏడాదికి 184 కోట్లు ప్రభుత్వం మంజూరు చేస్తోందని తెలిపారు.

# గుడిపాడులో సిమెంట్ రోడ్డు ప్రారంభం

### ఎమ్మెల్యే పుట్టా సుధాకర్ యాదవ్..

**దువ్వూరు (తెలుగోడు), జనవరి 6 :**
కూటమి ప్రభుత్వం ఎల్లప్పుడూ రైతుల సంక్షమానికి పెద్దపీట వేస్తుందని, రైతుల అభ్యున్నతే ధ్యేయంగా తమ పాలన సాగుతుందని మైదుకూరు నియోజకవర్గ శాసనసభ్యులు పుట్టా సుధాకర్ యాదవ్ పేర్కొన్నారు. మంగళవారం దువ్వూరు మండలంలో నిర్వహించిన 'పల్లె పండుగ 2.0' కార్యక్రమంలో భాగంగా ఆయన పలు అభివృద్ధి పనులకు శ్రీకారం చుట్టారు.

**అభివృద్ధి పనుల ప్రారంభం..**
ఈ సందర్భంగా గుడిపాడు గ్రామంలో మహాత్మాగాంధీ జాతీయ ఉపాధి హామీ పథకం కింద 10 లక్షల రూపాయల వ్యయంతో నిర్మించిన సిమెంట్ రోడ్లను ఎమ్మెల్యే ప్రారంభించారు. అనంతరం అదే గ్రామంలో పశువుల సంరక్షణ కోసం నిర్మించనున్న మిని గోకులం షెడ్ నిర్మాణానికి భూమి పూజ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. గ్రామాల్లో మౌలిక సదుపాయాల కల్పనకు ప్రభుత్వం కట్టుబడి ఉందని, ప్రతి పల్లెను అభివృద్ధి పథంలో నడిపిస్తామని ధీమా వ్యక్తం చేశారు.

**స్వచ్ఛ సంక్రాంతి – గ్రామసభ..**
పల్లె పండుగలో భాగంగా నిర్వహించిన స్వచ్ఛ సంక్రాంతి మరియు గ్రామసభ కార్యక్రమాల్లో ఎమ్మెల్యే పాల్గొన్నారు. గ్రామాల పరిశుభ్రతపై ప్రజలకు అవగాహన కల్పిస్తూ, సంక్రాంతి పండుగను ఆనందోత్సాహాల



సిమెంట్ రోడ్డును ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే పుట్టా సుధాకర్ యాదవ్

మధ్య జరుపుకోవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో దువ్వూరు మండల టీడీపీ అధ్యక్షుడు బోరెడ్డి వెంకటరమణారెడ్డి, పట్టణ అధ్యక్షుడు పాపినేని రాంబాబు, తహసిల్దార్ సంజీవరెడ్డి, ఎంపీడీవో సుబ్బారెడ్డి, ఆర్డబ్ల్యూఎస్ ఏఈ శివకుమార్, ఉపాధి హామీ అధికారి లక్ష్మి నారాయణ,శెట్టి నాగరాజు యాదవ్, తోట శేషయ్య వివిధ శాఖల ఉన్నతాధికారులు, మండల వ్యాప్త టీడీపీ నాయకులు మరియు కార్యకర్తలు పాల్గొన్నారు.

# పదో తరగతిలో వంద శాతం ఫలితాలే లక్ష్యంగా పనిచేయాలి

### ఉప విద్యాధికారిణి యు. మీనాక్షి..

**దువ్వూరు (తెలుగోడు), జనవరి 6:**
ఈ విద్యా సంవత్సరం పదో తరగతి ఫలితాల్లో విద్యార్థులు మెరుగైన ప్రతిభ కనబరిచేలా ఉపాధ్యాయులు ప్రత్యేక శ్రద్ధ వహించాలని ప్రొద్దుటూరు ఉప విద్యాధికారిణి శ్రీమతి యు. మీనాక్షి సూచించారు. మంగళవారం ఆమె దువ్వూరు మండలంలోని పలు పాఠశాల, ు విద్యాశాఖ కార్యాలయాన్ని ఆకస్మికంగా తనిఖీ చేశారు. ?ముందుగా మండల విద్యాశాఖాధికారి కార్యాలయాన్ని సందర్శించి, కార్యాలయ పనితీరును, రికార్డులను అడిగి తెలుసుకున్నారు. అనంతరం స్థానిక కస్తూరిబాయ్ పాఠశాలను సందర్శించి, విద్యార్థినుల విద్యా ప్రగతిపై ప్రిన్సిపాల్‌తో సమీక్ష నిర్వహించారు. అనంతరం దువ్వూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను సందర్శించిన ఆమె, పదో తరగతి విద్యార్థుల కోసం అమలు చేస్తున్న ప్రత్యేక కార్యాచరణ ప్రణాళికను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. విద్యార్థుల చదువుపై ఎప్పటికప్పుడు నిఘా ఉంచాలని, వెనుకబడిన విద్యార్థులపై ప్రత్యేక దృష్టి సారించాలని ఉపాధ్యాయులను కోరారు. అలాగే పాఠశాల పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని,



ఎంఈఓ కార్యాలయాన్ని తనిఖీ చేస్తున్న ఉప విద్యాధికారిణి మీనాక్షి

విద్యార్థులకు ఆహ్లాదకరమైన వాతావరణం కల్పించాలని సూచించారు. ?ఈ కార్యక్రమంలో విద్యాశాఖాధికారి-1 రమణయ్య , కస్తూరిబాయ్ పాఠశాల ప్రిన్సిపాల్ మల్లేశ్వరి , జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఆవుల శ్రీనివాసులు మరియు ఇతర ఉపాధ్యాయ సిబ్బంది పాల్గొన్నారు.

# జెండాదిబ్బలో పోలీసుల కార్డన్ సెర్చ్

**సంగం (తెలుగోడు), జనవరి 6:**
సంగం మండలంలోని జెండా దిబ్బ గ్రామపంచాయతీలో పోలీస్ యంత్రాంగం కార్డన్ సెర్చ్ నిర్వహించారు. ఆత్మకూరు డిఎస్పి వేణుగోపాల్ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం నిర్వహించారు.. ఈ సందర్భంగా ఆత్మకూరు డిఎస్పి వేణుగోపాల్ స్థానిక విలేకరులతో మాట్లాడుతూ నేరాలను నియంత్రించడమే ఈ తనిఖీల ఉద్దేశమని తెలిపారు. ఇద్దరు సిఐలు, 8 మంది ఎస్సైలు, 40 మంది కానిస్టేబుళ్లతో గ్రామాన్ని క్షుణ్ణంగా పరిశీలించామన్నారు. సంగం. ఏ ఎస్ పేట. చేజర్ల. అనంతసాగరం మండలాలకు చెందిన ఎస్ఐలు సోదాల్లో పాల్గొన్నారన్నారు. తనిఖీల్లో భాగంగా 56 బైకులు, ఎనిమిది ఆటోలు సీజ్ చేసినట్లు డీఎస్పీ వెల్లడించారు. ఈ వాహనాలకు సంబంధించి ధ్రువీకరణ పత్రాలు సక్రమంగా లేకపోవడంతో వీటిని సీజ్ చేసినట్లు ఆయన తెలిపారు. అదే విధంగా గ్రామంలోని నలుగురు రౌడీషీటర్లు అదుపులోకి తీసుకోన్నామన్నారు. బయట ప్రాంతాల నుండి రాత్రులు కొత్త వ్యక్తులు గ్రామానికి వస్తున్నారనే సమాచారంతో తనిఖీలు నిర్వహించామన్నారు. సైబర్ నేరగాళ్లపై రోడ్డు భద్రతలపై స్థానిక గ్రామస్తులకు డిఎస్పి అవగాహన కల్పించారు. జిల్లా ఎస్పీ రజిత వేజెండ్ల ఆదేశాల మేరకు ఈ కార్యక్రమాన్ని నిర్వహించినట్లు డీఎస్పీ వేణుగోపాల్ తెలిపారు. సైబర్ నేరగాళ్ల పట్ల ప్రతి




జెండా దిబ్బ గ్రామపంచాయతీలో కార్డన్ సెర్చ్ నిర్వహించిన పోలీసులు

ఒక్కరూ అప్రమత్తంగా ఉండాలని ఆయన తెలిపారు. ముఖ్యంగా యువత ప్రభుత్వ విధానాలకు వ్యతిరేకంగా పనిచేస్తే కఠిన చర్యలు తప్పవని డిఎస్పీ హెచ్చరించారు.




తనిఖీల్లో పోలీసులు స్వాధీనం చేసుకున్న బైక్‌లు, ఆటోలు




విద్యార్థులు సిబ్బందితో కలిసి ర్యాలీ నిర్వహిస్తున్న ఎస్ఐ ధనుంజయుడు

# రోడ్డు భద్రతపై అవగాహన ర్యాలీ

### యస్ఐ ధనుంజయుడు ..

**దువ్వూరు, (తెలుగోడు) జనవరి 6:**
37వ జాతీయ రోడ్డు భద్రత వారోత్సవాలలో భాగంగా మంగళవారం ఎస్ఐ ధనుంజయుడు ఆధ్వర్యంలో దువ్వూరు పోలీస్ స్టేషన్ వద్ద నుండి, దువ్వూరు వై జంక్షన్ సెంటర్ వరకు పాఠశాలల విద్యార్థులచే రహదారి ప్రయాణ భద్రత పై అవగాహన ర్యాలీ నిర్వహించారు, అనంతరం విద్యార్థులు మానవ హారంగా ఎర్పడ్డారు, ?ఈ సందర్భంగా ఎస్సై ధనుంజయుడు మాట్లాడుతూ ద్విచక్ర వాహనదారులు హెల్మెట్ ధరించడం ద్వారా, కారు ప్రయాణికులు సీట్ బెల్ట్ ధరించడం ద్వారా ప్రాణాలను కాపాడుకోవచ్చని తెలిపారు, మద్యం సేవించి వాహనాలు నడపడం, అతివేగం, రహదారి నియమాలను పాఠించకపోవడం వల్ల ప్రమాదాలు సంభవిస్తాయని కాబట్టి ప్రతి వాహనదారుడు హెల్మెట్, సిట్ బెల్టలను తప్పక దరించి, రహదారి నియమాలను పాఠించి తద్వారా ప్రమాదాల భారిన పడకుండా చూసుకోవాలని తెలిపారు, ఈ కార్యక్రమంలో దువ్వూరు ప్రాథమిక పాఠశాల హెడమాస్టర్ ఆవుల శ్రీనివాసులు, పాఠశాల విద్యార్థులు, దువ్వూరు పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# ట్రూడౌన్ అమలు చారిత్రాత్మక నిర్ణయం

### డీసీసీబీ చైర్మన్ మంచూరు సూర్యనారాయణ రెడ్డి

**బద్వేల్ (తెలుగోడు), జనవరి 6:**



దేశంలో విద్యుత్ ఛార్జీలలో ట్రూ డౌన్ అమలు చేసిన ఏకైక ప్రభుత్వం ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నాయకత్వంలోని కూటమి ప్రభుత్వం అని ఉమ్మడి కడప జిల్లా డీసీసీ బ్యాంక్ చైర్మన్ మంచూరు సూర్యనారాయణ రెడ్డి అన్నారు. విద్యుత్ చార్జీలపై మంగళవారం మీడియాకు ఒక ప్రకటన విడుదల చేసారు. ట్రూడౌన్ చార్జీలు అమలు చేయడమే కాకుండా 2019- 24 మధ్య కాలానికి 4,498 కోట్ల ట్రూఅప్ చార్జీల భారాన్ని ప్రభుత్వమే భరిస్తుందని చారిత్రాత్మక నిర్ణయం తీసుకున్న ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుకి ఉమ్మడి కడప జిల్లా ప్రజల తరపున కృతజ్ఞతలు తెలుపుతున్నానన్నారు. విద్యుత్ ఛార్జీలు తగ్గిస్తామని చెప్పి అధికారంలోకి వచ్చిన వైసీపీ, ఐదేళ్ల పాలనలో 9సార్లు విద్యుత్ ఛార్జీలు పెంచి ప్రజలపై 32 వేల కోట్ల భారం మోపిందన్నారు. గత వైసీపీ ప్రభుత్వంలో యూనిట్ విద్యుత్ రూ. 5.19 కి కొనుగోలు చేస్తే కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత రూ.4.70కే కొనుగోలు చేస్తున్నామన్నారు. వైసీపీ ప్రభుత్వంలో ఆక్వా రైతుల నుంచి యూనిట్‌కు రూ.3.50 వసూలు చేస్తే, కూటమి ప్రభుత్వం వచ్చిన తర్వాత రూ.1.50కి తగ్గిస్తూ ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు నిర్ణయం తీసుకున్నారన్నారు. మారుతున్న పరిస్థితులకు అనుగుణంగా అవకాశం ఉన్నంతవరకు తక్కువ ధరకు విద్యుత్తు కొనుగోలు చేయడంతో పాటు, రాష్ట్రంలో రెన్యూవబుల్ ఎనర్జీకి అధిక ప్రాధాన్యత ఇస్తూ సోలార్, పవన్ విద్యుత్ ప్రాజెక్టులను ప్రోత్సహిస్తూ ప్రజలపై విద్యుత్ ఛార్జీల భారం తగ్గించే లక్ష్యంతో ముందుకు వెళుతున్నామని డీసీసీబీ చైర్మన్ వివరించారు. ఇందులో భాగంగా ఎస్సీ ఎస్టీలకు ఉచిత సోలార్ రూఫ్ టాప్ లు, బీసీలకు 20 వేలు అదనపు సబ్సిడీ ఇవ్వడం వంటివి అమలు చేస్తున్నామని డీసీసీబీ చైర్మన్ మంచూరు సూర్యనారాయణ రెడ్డి వెల్లడించారు.

# ప్రభుత్వ స్థలాల్లో అక్రమ వ్యాపారాలు

**సంగం (తెలుగోడు), జనవరి 6:**
సంఘం మండలం దువ్వూరు పంచాయతీ పరిధి జాతీయ రహదారి పక్కన ప్రభుత్వ స్థలంలో కృష్ణా జిల్లాకు చెందిన వ్యాపారస్తులు అక్రమంగా కట్టడాలు కట్టి వ్యాపారాలు సాగిస్తుంటే సంబంధిత రెవెన్యూ అధికారులు మాత్రం పట్టించుకోవడం లేదని స్థానికులు ఆరోపిస్తున్నారు. ప్రభుత్వ స్థలంలో నిర్మాణం కట్టేది ఒకరు వ్యాపారాలకి లీజుకి ఇచ్చేది మరొకరు అని అన్నారు. ప్రభుత్వ స్థలాలలో ఎవరికి తోచినట్లుగా వారు ఆక్రమించుకున్నా పంచాయతీరాజ్ రెవెన్యూ అధికారులు పట్టించుకోవడం లేదన్నారు. మరో పక్కన ఇరిగేషన్ శాఖ పరిధిలో పంట కాలువల గట్టుపై ఈ నిర్మాణాలు ఏర్పాటు చేసుకొని వేలకు వేల రూపాయలు లీజు దండుకుంటున్నారని విమర్శలు కూడా ఉన్నాయి. ఈ పంచాయతీకి సంబంధించి రెవెన్యూ అధికారిని వివరణ కోరగా తాను ఇన్చార్జిని మాత్రమేనని వీఆర్వో తెలిపారు. ఇలాంటి నిర్మాణాలు ముందే తొలగించి ఉంటే ఇప్పుడు ఈ పరిస్థితి వచ్చేది కాదన్నారు. ఈ విషయం తహసీల్దార్ దృష్టికి తీసుకువస్తామన్నారు. ఈ వ్యాపారాలు కొనసాగిచ్చేటప్పుడు సమయంలో రోడ్డు ప్రమాదాలను ఎక్కువగా జరిగాయని స్థానికులు ఆరోపిస్తున్నారు. ప్రమాదాలు జరుగుతున్నా చాపల వ్యాపారాలు మాత్రం ఇష్టారాజ్యంగా కొనసాగిస్తున్నారు.



ప్రభుత్వ స్థలంలో వెలసిన అక్రమ నిర్మాణాలు

# విద్యుత్ సరఫరాలో అంతరాయం, లోవోల్టేజీ సమస్యలు పరిష్కారం

### కరెంటోళ్ల జనబాటలో ఎస్.ఈ.రమణ..

**ముద్దనూరు (తెలుగోడు), డిసెంబర్ 6:**
జిల్లాలో రైతులకు ప్రజలకు విద్యుత్తు అంతరాయం జరగకుండా, లోవోల్టేజ్ సమస్యలు రాకుండా చేస్తామని, జిల్లా విద్యుత్ శాఖ అధికారి రమణ పేర్కొన్నారు. మండల పరిధిలోని నొస్సంవారిపల్లెలో కరెంట్ ల్లో జన బాటలో భాగంగా ఎస్ ఈ రమణ విస్తృత పర్యటన చేశారు. ఇందులో భాగంగా ఆయన గ్రామ ప్రజలతో మాట్లాడుతూ వినియోగదారులు విద్యుత్ వాహకాల వినియోగంలో వినియోగదారులు జాగ్రత్తలు పాటించాలన్నారు. అంతకు ముందుగా కరెంటుల్ల జన పాట అనే వాల్ పోస్టర్ను అధికారులు గ్రామస్తులకు తెలిపి ఆవిష్కరించారు. అలాగే కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన పీఎం సూర్య ఘర్ వినియోగంపై అవగాహన కల్పించారు. ఈ పథకంలో 78,000 సబ్సిడీ అందుతుందని అలాగే బీసీ వినియోగదారులకు 20000 ప్రోత్సహకం లభిస్తుందని ఈ అవకాశాన్ని ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. అనంతరం ఆర్ డి ఎస్ ఎస్ పథకం తో



కరపత్రాలు విడుదల చేస్తున్న ఎస్.ఈ.రమణ



కరెంటోళ్ల జనబాటలో మాట్లాడుతున్న ఎస్.ఈ.రమణ

ఏర్పాటుచేసిన డిస్ట్రిబ్యూషన్ ట్రాన్స్ఫార్మర్ ను ఆయన తనిఖీ చేసి దీనివల్ల విద్యుత్ సరఫరా నాణ్యత మెరుగుపడటం లోడ్ సమస్యలు తగ్గడం వినియోగదారులకు నిరంతరం విద్యుత్ సరఫరా అందుబాటులోకి రావడం వంటి అంశాలను తెలిపి, విద్యుత్ శాఖ అధికారులకు సూచనలు ఇచ్చారు. ఈ సందర్శనలో భాగంగా సంబంధిత గ్రామస్తులు పుల్లారెడ్డి మోహన్ తదితర గ్రామస్తులు గ్రామానికి డిస్ట్రిబ్యూషన్ ట్రాన్స్ఫార్మర్ ఏర్పాటు చేయడం ద్వారా నిరంతరం త్రీఫేస్ కరెంటు లో వోల్టేజ్ లేకుండా వాహనాలకు చార్జింగ్, తదితర చిన్న తరహా విద్యుత్ వాహక ఇండస్ట్రీస్, వ్యవసాయ రైతులకు నిరంతరం గ్రామానికి 24 గంటలు త్రీఫేస్ విద్యుత్ సరఫరా ఉండడంతో ప్రతి ఒక్కరూ సంతృప్తి ఉన్నామని ఎస్ ఈ గారికి తెలుపుతూ విద్యుత్ అధికారులకు కృతజ్ఞత తెలిపారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్/ కమర్షియల్ మోహన్ కుమార్ ఏ ఈ శ్రీనివాసరెడ్డి, ఉప్పులూరు ఎల్ఐ కుమార్, తదితర విద్యుత్ సిబ్బందితోపాటు గ్రామస్తులు శివ శంకర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# కడపలో శ్రీరామ మహా శోభాయాత్ర, కళ్యాణం

### ఏర్పాట్లపై అధికారులతో ప్రజా ప్రతినిధుల కీలక సమీక్ష ..

**ముద్దనూరు (తెలుగోడు), డిసెంబర్ 6:**
అయోధ్య ఐక్య వేదిక ఆధ్వర్యంలో ఈనెల 21, 22 తేదీలలో కడప మున్సిపల్ గ్రౌండ్స్‌లో అత్యంత వైభవంగా జరగనున్న శ్రీరామ మహా శోభాయాత్ర, శ్రీ సీతారాముల కళ్యాణం ఏర్పాట్లపై కలెక్టరేట్‌లోని పి.జి.ఆర్.సి. సభా భవనంలో మంగళవారం ప్రజా ప్రతినిధిలు అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో టీడీపీ



సమావేశంలో పాల్గొన్న అధికారులు, నాయకులు



అధికారులతో సమీక్ష నిర్వహిస్తున్న దృశ్యం

పొలిట్ బ్యూరో సభ్యులు శ్రీ రెడ్డప్పగారి శ్రీనివాసరెడ్డి, ప్రభుత్వ విప్, కడప ఎమ్మెల్యే శ్రీమతి రెడ్డప్పగారి మాధవి రెడ్డి పాల్గొని అధికారులకు పలు సూచనలు చేశారు. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా, కార్యక్రమం విజయవంతం అయ్యేలా అన్ని ఏర్పాట్లు ఘనంగా ఉండాలని వారు ఆదేశించారు. ఈ కార్యక్రమంలో మాజీ గ్రంధాలయ చైర్మన్ అందురూ రాంప్రసాద్ రెడ్డి, ఏపీ లేబర్ వెల్ఫేర్ బోర్డ్ డైరెక్టర్ ఎల్.చంద్రమోహన్ రెడ్డి, కార్పొరేటర్లు బాలకృష్ణారెడ్డి, నాగేంద్ర నాయుడు, సూర్యనారాయణ, సింగారెడ్డి రాంచంద్రారెడ్డి, జనసేన నాయకులు రమణ, పసుపులేటి మనోజ్,మహా శోభా యాత్ర కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.



రిలే నిరాహార దీక్షలు చేపట్టిన కో-ఆపరేటివ్ సొసైటీ బ్యాంకు ఉద్యోగులు

# కో-ఆపరేటివ్ సొసైటీ బ్యాంకు ఉద్యోగుల రిలే నిరాహార దీక్షలు

**తాడిపత్రి (తెలుగోడు), జనవరి 6 :**
పట్టణంలోని కో-ఆపరేటివ్ సొసైటీ బ్యాంకు ఎదుట ఏపీ స్టేట్ ప్రైమరీ అగ్రికల్చరల్, కో-ఆపరేటివ్ సొసైటీస్ ఎంప్లాయిస్ యూనియన్, సిఐటియు ఆధ్వర్యంలో న్యాయమైన డిమాండ్ల సాధనకై మంగళవారం ఉద్యోగుల రిలే నిరాహార దీక్ష చేపట్టారు. ఈ సందర్భంగా సిఐటియు జిల్లా కార్యదర్శి శ్రీనివాసులు, తాడిపత్రి డివిజన్ సెక్రటరీ నరేంద్ర రెడ్డి, మండల అధ్యక్షులు ఉమా గౌడ్ మాట్లాడుతూ జి.ఓ.ఎంఎస్ నెం.36, తేదీ 01-03-2019 ప్రకారం కో-ఆపరేటివ్ సొసైటీల ఉద్యోగులకు వర్తించాల్సిన పే స్కేలు, సేవా నిబంధనలను పూర్తిగా అమలు చేయాలన్నారు. 01-03-2019 నుండి అమలులోకి రావాల్సిన పే రివిజన్ బకాయిలను వెంటనే విడుదల చేయాలన్నారు. రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులకు అనుగుణంగా డిఏను క్రమం తప్పకుండా మంజూరు చేయాలన్నారు. కో-ఆపరేటివ్ సొసైటీల్లో పనిచేస్తున్న ఉద్యోగులకు సర్వీస్ రూల్స్‌ను ఖరారు చేసి అమలు చేయాలన్నారు. ఉద్యోగులకు వర్తించేలా 6 శాతం డిఏ, ఇతర అలవెన్సులు పూర్తిగా చెల్లించాలన్నారు. కో-ఆపరేటివ్ సొసైటీలపై అమలులో ఉన్న ఇన్‌స్పెక్షన్, సూపర్విజన్ చార్జీలను (2.80%) తగ్గించి ఉద్యోగులపై భారం పడకుండా చూడాలన్నారు. రిటైర్ అయిన ఉద్యోగులకు సంబంధించిన గ్రాట్యుటీ, పీఎఫ్, ఇతర రిటైర్మెంట్ బెనిఫిట్స్‌ను ఆలస్యం లేకుండా చెల్లించాలన్నారు. ఉద్యోగ భద్రత కల్పిస్తూ యాదృచ్ఛిక చర్యలు, సస్పెన్షన్లు నిలిపి వేయాలన్నారు. కో-ఆపరేటివ్ సొసైటీ బ్యాంకు ఉద్యోగులు ఎన్నాళ్లుగానో ఎదురుచూస్తున్న న్యాయమైన డిమాండ్లను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని డిమాండ్ చేశారు. ఉద్యోగుల సమస్యలను ప్రభుత్వం నిర్లక్ష్యం చేస్తే, సిఐటియు అనుబంధ సంఘాల మద్దతుతో పెద్ద ఎత్తున ఉద్యమాన్ని ఉధృతం చేస్తామని రాష్ట్ర ప్రభుత్వాన్ని హెచ్చరించారు. రిలే నిరాహార దీక్ష కార్యక్రమంలో నారాయణ, రమణ రెడ్డి, రామాంజనేయులు, వీరేంద్ర రెడ్డి, నాగేశ్ గుప్త, అంజనేయులు, నారాయణ స్వామి, మురళీ మోహన్, శంకర్, అంజనేయులు, కృష్ణావేణి, మహమ్మద్ గౌస్, హనుమంతు, నాగరాజు, శ్రీనివాసులు, హరి రంగా, ప్రేమ, మున్నఫా, కో-ఆపరేటివ్ సొసైటీ ఉద్యోగులు భారీ సంఖ్యలో పాల్గొన్నారు



తోపుదుర్తిలో పట్టాదారు పాసుపుస్తకాలు పంపిణి చేసిన తహసీల్దార్ క్ష్మానాయక్

# రైతులకు పట్టాదారు పాసు పుస్తకాలు పంపిణీ

**ఆత్మకూరు (తెలుగోడు), జనవరి 6:**
ఆత్మకూరు మండలం తోపుదుర్తి గ్రామంలో మీ భూమి మీ హక్కు పేరుతో ప్రభుత్వ రాజముద్రతో ముద్రించిన పట్టాదారు పాస్ పుస్తకాలను మంగళవారం రైతులకు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో తహసిల్దార్ లక్ష్మానాయక్, రీ సర్వే డిటి నాగమణి, రెవెన్యూ ఇన్స్పెక్టర్ శ్రీహరి, వీఆర్వోలు నాగేంద్ర, వసంత కుమార్, తెలుగుదేశం పార్టీ మండల కన్వీనర్ గంతి శ్రీనివాసులు, పి.యాలేరు వ్యవసాయ సహకార సొసైటీ చైర్మన్ కృష్ణమోహన్ చౌదరి, హిందూపురం పార్లమెంట్ అధికార ప్రతినిధి శశాంక్ చౌదరి, బండి పరశురాం, సొసైటీ డైరెక్టర్ బొమ్మయ్య, నాయకులు లింగమయ్య, రాజేష్, తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# శ్రీ విఘ్నేశ్వరాలయంలో ఘనంగా సంకష్ట చతుర్థి వేడుకలు

స్వామివారికి ప్రత్యేక అభిషేకం.. పల్లకి సేవలో పాల్గొన్న భక్తులు..

**బెళుగుప్ప (తెలుగోడు), జనవరి 6 :**
బెళుగుప్ప శ్రీ విఘ్నేశ్వర స్వామి ఆలయంలో ప్రతి నెలలో వచ్చే సంకష్ట చతుర్థిని ఆలయ అభివృద్ధి కమిటీ ఆధ్వర్యంలో ఎంతో ఘనంగా నిర్వహిస్తారు. అందులో భాగంగానే మంగళవారం సంకష్ట చతుర్థి వేడుకలను ఎంతో ఘనంగా నిర్వహించారు. సంకష్ట చతుర్థి ని పురస్కరించుకొని మంగళవారం ఉదయమే శ్రీ విఘ్నేశ్వర స్వామి మూలవిరాట్ కు ఆలయ ప్రధాన అర్చకులు రాంబాబు స్వామి, ఆలయ అభివృద్ధి కమిటీ సభ్యుల ఆధ్వర్యంలో అభిషేకం ప్రత్యేక పూజలు నిర్వహించారు. సాయంత్రం స్వామివారికి పంచామృతాభిషేకం, వివిధ రకాల పూలతో స్వామివారిని ప్రత్యేకంగా అలంకరించారు. "ఓం గం గణపతయే నమః" అంటూ భక్తులు నామస్మరణంతో స్వామి వారి ఉత్సవ విగ్రహాన్ని పల్లకిలో ఉంచి పూజలు అనంతరం పల్లకి సేవ నిర్వహించారు. పల్లకి సేవలు భక్తులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. అనంతరం భక్తులకు ఆలయ అభివృద్ధి కమిటీ ఆధ్వర్యంలో తీర్థప్రసాదాలు అందజేశారు.



ప్రత్యేక అలంకరణలో శ్రీ విఘ్నేశ్వర స్వామి. పూజల్లో పాల్గొన్న భక్తులు

# టీడీపీ జిల్లా నేత పయ్యావుల శ్రీనివాసులుకు నూతన సంవత్సర శుభాకాంక్షలు

**బెళుగుప్ప (తెలుగోడు), జనవరి 6:**
మంత్రి పయ్యావుల సోదరులు, టీడీపీ జిల్లా నేత పయ్యావుల శ్రీనివాసులను మంగళవారం అనంతపురంలోని తన స్వగృహంలో బెళుగుప్ప మండలం ఆవులెన్న గ్రామ సర్పంచ్ రామ్మోహన్ చౌదరి, ఎర్రిస్వామి, వెంకటస్వామి కలసి పయ్యావుల శ్రీనివాసులకు పుష్పగుచ్ఛం అందించి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు.



టీడీపీ జిల్లా నేత పయ్యావుల శ్రీనివాసులకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలుపుతున్న ఆవులెన్న గ్రామ సర్పంచ్ రామ్మోహన్ చౌదరి ఇతర నాయకులు..

# రాజముద్ర పట్టాదారు పాసు పుస్తకాలతో భూ సమస్యలకు చెక్

## ఆవులెన్నలో రైతులకు పట్టాదారు పాసు పుస్తకాలు పంపిణీ.. తహసిల్దార్ అనిల్ కుమార్.. గ్రామ సర్పంచ్ రామ్మోహన్ చౌదరి ..

**బెళుగుప్ప (తెలుగోడు), జనవరి 6:**
గ్రామాల్లో భూ సమస్యలు రాకుండా ప్రభుత్వము నూతన ఒరవడి కి శ్రీకారం చుడుతూ మీ భూమి మీ హక్కు తో ప్రభుత్వ రాజముద్ర కలిగిన పట్టాదార్ పాస్ పుస్తకాలను రైతులకు పంపిణీ చేస్తుందని తహసిల్దార్ అనిల్ కుమార్, గ్రామ సర్పంచ్ రామ్మోహన్ చౌదరి పేర్కొన్నారు. మంగళవారం బెళుగుప్ప మండలం పరిధిలోని ఆవులెన్న గ్రామంలో రైతులకు ప్రభుత్వ రాజముద్ర కలిగిన పట్టాదార్ పాస్ పుస్తకాలను రైతులకు అందించే కార్యక్రమాన్ని చేపట్టింది. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో తహసిల్దార్ అనిల్ కుమార్ మాట్లాడుతూ గ్రామాల్లో రైతులకు సంబంధించిన భూములను రీ సర్వే చేసి హద్దులతోపాటు, డిజిటల్లైజేషన్ చేసి రైతు ఫోటోతో, రాజముద్ర కలిగిన పట్టాదార్ పాస్ పుస్తకాలను అర్హులైన ప్రతి ఒక్కరికి అందజేస్తున్నామన్నారు. గ్రామ సర్పంచ్ రామ్మోహన్ చౌదరి మాట్లాడుతూ గత ప్రభుత్వ హయాంలో రైతులకు సంబంధించిన భూముల పాస్ పుస్తకాలపై రైతులకు ఇష్టం లేకపోయినా అప్పటి ముఖ్యమంత్రి ఫోటోను రైతు పాస్ పుస్తకం పై ముద్రించి రైతులకు ఇచ్చే వారన్నారు. అలాగే భూముల హద్దులకు సంబంధించిన రాళ్లపైన కూడా ఫోటో పిచ్చితో ఫోటోలను ముద్రించారు. నేడు రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు రైతులకు సంబంధించిన భూముల హక్కులను వారికే సొంతమని, ప్రభుత్వ రాజముద్ర కలిగిన రైతు పట్టాదారు పాస్ పుస్తకాలను అందిస్తున్నారన్నారు. ముఖ్యంగా రాష్ట్ర ఆర్థిక శాఖ మంత్రి పయ్యావుల కేశవ్ మండలం లో ఎంతో అభివృద్ధి చేస్తున్నారన్నారు. అనంతరం తహసిల్దార్ అనిల్ కుమార్, రీ సర్వే డిప్యూటీ తహసిల్దార్ గురుబ్రహ్మ, గ్రామ సర్పంచ్ రామ్మోహన్ చౌదరి, ఇతరులతో కలిసి 385 మంది రైతులకు ప్రభుత్వ రాజముద్ర కలిగిన పట్టాదారు పాస్ పుస్తకాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో తహసిల్దార్ అనిల్ కుమార్ రీ సర్వే డిప్యూటీ తహసిల్దార్ గురుబ్రహ్మ,గ్రామ సర్పంచ్ రామ్మోహన్ చౌదరి, ఎర్రి స్వామి, నరసింహులు, పోలూరి రమేష్, తమ్మినేని జయరాం, బాలసుబ్బయ్య, వెంకటస్వామి, సుబ్బన్న, దూదేకుల పెద్ద హసానప్ప, ప్రహల్లాద, తదితరులు పాల్గొన్నారు



ఆవులెన్నలో రైతుల సమావేశంలో మాట్లాడుతున్న తహసిల్దార్ అనిల్ కుమార్



రైతు పట్టాదార్ పాస్ పుస్తకాలను సర్పంచ్ రామ్మోహన్ చౌదరితో కలిసి పంపిణీ చేస్తున్న అధికారులు

# ఘనంగా స్వామి వివేకానంద జయంతి

## ప్రతి విద్యార్థి స్వామి వివేకానందను ఆదర్శంగా తీసుకోవాలి .. అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ నేతలు..

**తాడిపత్రి (తెలుగోడు), జనవరి 6:**
ఈనెల12న స్వామి వివేకానంద జయంతిని పురస్కరించుకొని మంగళవారం ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాలలో సెమినార్ నిర్వహించారు. ముందుగా వివేకానంద చిత్రపటానికి పూలమాల సమర్పించి, జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. తాడిపత్రి ప్రైవేటు స్కూల్స్ అసోసియేషన్ నగర అధ్యక్షులు నాగవీరారెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడుతూ స్వామి వివేకానంద చెప్పినట్లు ప్రతి విద్యార్థి జీవితంలో మైదానానికి వెళ్లి ఆటలాడుకోవడం అలవర్చుకోవాలని తెలిపారు. రాష్ట్ర సంయుక్త కార్యదర్శి అఖిల్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ భారతదేశ ఘనతను విదేశాలకు చాటి చెప్పినటువంటి మహనీయుడు స్వామి వివేకానంద అని ఇనుప కండరాలు ఉక్కు నరాలు వజ్ర సంకల్పం మనసు కలిగినటువంటి వంద మంది యువకులను నాకు ఇస్తే దేశానికి స్వాతంత్రం ఇస్తానన్నటువంటి వివేకానందను విద్యార్థులు ఆదర్శంగా తీసుకోవాలన్నారు. పరస్త్రీని తల్లిగా పూజించే సమాజం విశ్వంలో ఏదైనా ఉంది అంటే అది కేవలం భారతదేశమని ప్రపంచ దేశాలకు చాటి చెప్పిన వ్యక్తి స్వామి వివేకానంద అని తెలిపారు. ఎంతో మహోన్నతమైన వ్యక్తిని అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ ఆదర్శంగా తీసుకొని వివేకానందుని మాట ఎబివిపి బాటగా, ఎబివిపి నిరంతరం స్వామి వివేకానంద ఆశయాలను సాధించడం కోసం దేశ అభివృద్ధి కోసం పని చేస్తూ, విద్యార్థులలో జాతీయ భావాలను పెంపొందించి విద్యార్థులను దేశభక్తులుగా తీర్చిదిద్దడంలో ఎబివిపి నిమగ్నమై ఉందన్నారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ శివరామకృష్ణ, అధ్యాపకులు వీరస్వామి, సృజన, క్రిష్ణప్రియ, ఇతర అధ్యాపకులు ఎబివిపి నాయకులు కుళ్ళాయప్ప, మనోజ్, భాస్కర్, హర్షిత్ తదితరులు పాల్గొన్నారు.




స్వామి వివేకానంద చిత్రపటానికి పూలమాల సమర్పిస్తున్న దృశ్యం

# ఆనాడు ఓడారు.. ఈనాడు ఎలా గెలుస్తారు..

## టిడిపిలో చిచ్చు.. చీలిక చేయడం మీతరం కాదు.. ముగ్గురు ఎంపీటీసీ సభ్యులతో పోటీకి ఎలా సిద్ధమయ్యారు.. ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేయాలనుకున్నారు.. వెన్ను పోటుకు గురయ్యారు.. ఊటుకూరు ఎంపీటీసీ గవ్వల మల్లికార్జున్‌ను కిడ్నాప్ చేసి మాపై నిందవేస్తారా.. ఇదెక్కడి న్యాయం.. ప్రజాస్వామ్యబద్ధంగా ఎంపీపీ ఎన్నిక.. ఏకగ్రీవంగా ఎంపీపీని ఎన్నుకున్నారు.. ఎంపీ వేమిరెడ్డి, ఎమ్మెల్యే కాకర్ల సహకారంతో అభివృద్ధి .. టిడిపి సీనియర్ నాయకులు వనిపెంట సుబ్బారెడ్డి..

**ఉదయగిరి/వింజమూరు (తెలుగోడు), జనవరి 6 :**
వైసీపీ ప్రభుత్వంలో ఎనిమిది మంది ఎంపీటీసీ సభ్యుల బలమున్న ఆనాడే వైసిపి ఎంపీపీ అభ్యర్థిగా బీఫామ్ తీసుకున్న పల్లాల కొండారెడ్డి ఓడిపోయారని, 9 మంది టిడిపి ఎంపీటీసీ బలం ఉన్న ఈనాడు ఎలా గెలుస్తారని.. పోటీకి సిద్ధమయ్యారని.. ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేయాలని ప్రయత్నించారని, నమ్ముకున్న వారి చేతిలో వెన్నుపోటుకు గురయ్యారని టిడిపి సీనియర్ నాయకులు వని పెంట సుబ్బారెడ్డి పేర్కొన్నారు. మంగళవారం వింజమూరులోని తెలుగుదేశం ప్రధాన పార్టీ కార్యాలయంలో ఎంపీపీ వనిపెంట హైమావతి, ఎంపీటీసీ సభ్యులు, మండల కన్వీనర్ గూడా నరసారెడ్డి, ఇతర నాయకులతో కలిసి విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వింజమూరు మండలంలో మొత్తం 12 మంది ఎంపీటీసీలు ఉండగా, ఎనిమిది మంది వైసిపి బీఫామ్ మీద పోటీ చేసి గెలిచారన్నారు. ఆనాడు ఎంపీపీ ఎన్నిక సమయంలో ఎనిమిది మంది రెండు గ్రూపులుగా విడిపోయి మా వర్గం వారు గెలవడం జరిగిందన్నారు. ఆనాడు గెలిసిన ఎంపీపీ ఇనగనూరి మోహన్ రెడ్డి నా మధ్య ఒప్పందం ఉందని ఒప్పందం ప్రకారం నడుసుకోనందున అవిశ్వాసంతో ఇనగనూరి పదవిని కోల్పోవడం జరిగిందన్నారు. ఎన్నిక అనివార్యం అయినప్పుడు వారు మాకు మద్దతు ఇస్తారే తప్ప మీకు ఎలా ఇస్తారని, ముగ్గురు సభ్యులు ఉన్న మీరు ఎలా నెగ్గుతారని పోటీకి సిద్ధమయ్యారో ప్రజలకు వివరించాలన్నారు. ప్రజాస్వామ్య బద్ధంగా జిల్లా జాయింట్ కలెక్టర్ మొగిలి వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో సోమవారం ఎంపీపీ ఎన్నిక జరిగిందని, ఏకగ్రీవంగా వనిపెంట హైమావతిని ఎంపీపీగా ఎన్నుకున్నారన్నారు. వైసిపి నాయకులు ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేయాలనుకుని అపహాస్యం పాలయ్యారన్నారు. 2024 ఎన్నికలకు ముందే వైసిపి అధికారాన్ని వీడి ఏడు మంది ఎంపీటీసీ సభ్యులము అప్పటి ప్రతిపక్ష నేత, నేటి ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు సమక్షంలో టిడిపి పార్టీలో చేరడం జరిగిందన్నారు. గత నాలుగు నెలల క్రితం గవ్వల మల్లికార్జున ఎమ్మెల్యే కాకర్ల సురేష్ సమక్షంలో టిడిపిలో చేరారు అన్నారు. అప్పటి నుండి నేటి వరకు మాపై ఎలాంటి చర్యలు తీసుకొని మీరు వైసిపి ఎంపీటీసీలు అని చెప్పుకోవడం హాస్యాస్పదంగా ఉందన్నారు. వైసిపి నియోజకవర్గ ఇన్చార్జ్ మేకపాటి రాజగోపాల్ రెడ్డి, 12 మంది ఎంపీటీసీలు వైసిపి వారు ఉన్నారని చెప్పడం, విడ్డూరంగా ఉందన్నారు. ఏదైనా మాట్లాడే ముందు పూర్తి సమాచారం తెలుసుకుని మాట్లాడాలని, లేకపోతే మీరు కూడా అబాసుపాలు అవుతారన్నారు. ఊటుకూరు ఎంపీటీసీ సభ్యులు గవ్వల మల్లికార్జున్ ను గత నెల 30వ తేదీన వైసిపి నాయకులు ఊటుకూరు సమీపంలో కిడ్నాప్ చేశారని, బైకు కూడా అక్కడే వదిలివేయడం గుర్తించి, వింజమూరు పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేయడం జరిగిందన్నారు. నిన్న సోమవారం వారు బంధువులు ఆందోళనతో అతను దగ్గరకు వెళ్లి తీసుకు వెళ్లడం జరిగిందన్నారు. బులుగు మీడియాలో టిడిపి వారి అరాచకం అంటూ ప్రచారం చేశారన్నారు. టిడిపి ప్రభుత్వం ఉన్నప్పటికీ వైసీపీ వారి ఆగడాల మితిమీరిపోతున్నాయని, సరైన సమయంలో గుణపాఠం చెబుతామన్నారు. నెల్లూరు పార్లమెంటు సభ్యులు వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి, ఉదయగిరి శాసనసభ్యులు కాకర్ల సురేష్ సహకారంతో, మండలాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి చేసుకుంటామన్నారు. వచ్చే స్థానిక ఎన్నికల్లో అన్ని స్థానాల్లో విజయ దుందుభి మోగించి తెలుగుదేశం జెండాన్ని మరోసారి ఎగరవేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో మండల ఉపాధ్యక్షులు ఆనంది రమణయ్య, బసిరెడ్డి సుమలత, ఎంపీటీసీ సభ్యులు గవ్వల మల్లికార్జున, పల్లా పురుషోత్తం, కాటం ప్రసన్న, సాదం మౌనిక, పట్టణ అధ్యక్షులు గురజాల గోపి, మండల ప్రధాన కార్యదర్శి చల్లా శ్రీనివాసులు యాదవ్, సొసైటీ డైరెక్టర్ కోడూరు నాగిరెడ్డి, క్లస్టర్ ఇంచార్జ్ చేబ్రోలు వసంతరావు, కే శ్రీనివాసులు నాయుడు, అంకి పెద్దన్న, గవ్వల సుందరయ్య, గవ్వల రాము, తదితరులు పాల్గొన్నారు.




మాట్లాడుతున్న టిడిపి సీనియర్ నాయకులు వనిపెంట సుబ్బారెడ్డి



విజయవాడలో మంత్రి పయ్యావుల కేశవ్‌ను కలిసిన నాయకులు రాధాకృష్ణ,పెద్ద తిప్పయ్య,

# మంత్రి కేశవ్‌ను కలిసిన నాయకులు

**బెళుగుప్ప (తెలుగోడు), జనవరి 6:**
రాష్ట్ర ఆర్థిక శాఖ మంత్రి పయ్యావుల కేశవ్ ను మంగళవారం విజయవాడలోని తన కార్యాలయంలో బెళుగుప్ప మండలం సీనియర్ నాయకులు తగ్గుపర్తి రాధాకృష్ణ, పెద్ద తిప్పయ్య, మల్లికార్జున కలిశారు. మండలంలోని పలు సమస్యలపై నాయకులు మంత్రి దృష్టికి తీసుకుని వెళ్లారు. సమస్యలకు సంబంధించిన వివిధ శాఖల అధికారులతో మాట్లాడి వాటిని పరిష్కరించేందుకు కృషి చేస్తానన్నారు. అనంతరం నాయకులు రాధాకృష్ణ, పెద్ద తిప్పయ్య, మల్లికార్జున శ్రీ కనకదుర్గమ్మ అమ్మవారిని దర్శించుకున్నారు..



# రాయలసీమ ఎత్తిపోతల పథకం పరిశీలన

మాజీ మంత్రి, డాక్టర్ సాకే శైలజానాథ్

**శ్రీశైలం (తెలుగోడు), జనవరి 6:**
రాయలసీమ ప్రాంతానికి జీవనాడి వంటి రాయలసీమ ఎత్తిపోతల పథకాన్ని కూటమి ప్రభుత్వం ఉద్దేశపూర్వకంగా అడ్డుకుంటోందని మాజీ మంత్రి డాక్టర్ సాకే శైలజానాథ్ తీవ్రస్థాయిలో విమర్శించారు. సోమవారం ఆయన పార్టీ నాయకులతో కలిసి పోతిరెడ్డిపాడు హెడ్ రెగ్యులేటర్ ప్రాంతాన్ని సందర్శించి, అక్కడ నిలిచిపోయిన పనులను పరిశీలించారు. ప్రాజెక్టు ఆగిపోవడంపై ఆవేదన వ్యక్తం చేశారు. గత వైఎస్సార్‌సీపీ ప్రభుత్వ హయాంలో రాయలసీమలోని కరువు ప్రాంతాలకు సాగు, తాగునీరు అందించే లక్ష్యంతో సుమారు ?3,850 కోట్లతో ఈ ప్రాజెక్టును చేపట్టారని ఆయన గుర్తు చేశారు. ప్రస్తుతం పనులు నిలిచిపోవడం సీమ ప్రజలకు తీరని అన్యాయమని అన్నారు.

తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వ్యాఖ్యలను ఉటంకిసూ. చంద్రబాబు నాయుడు తన వ్యక్తిగత రాజకీయ ప్రయోజనాల కోసం రాయలసీమ హక్కులను పొరుగు రాష్ట్రానికి తాకట్టు పెట్టారని ఆరోపించారు. రేవంత్ రెడ్డి కోరగానే ప్రాజెక్టును ఆపేయడం రాయలసీమ ద్రోహమేనని మండిపడ్డారు. మరణ శాసనం: కరువు పీడిత ప్రాంతమైన రాయలసీమకు ఈ ప్రాజెక్టు నిలిపివేత ఒక "మరణ శాసనం" వంటిదని శైలజానాథ్ అభివర్ణించారు. కృష్ణా జలాల్లో రాయలసీమకు ఉన్న చట్టబద్ధమైన వాటాను వాడుకోకుండా ప్రభుత్వం అడ్డుపడుతోందని దుయ్యబట్టారు. ప్రభుత్వం వెంటనే స్పందించి రాయలసీమ ఎత్తిపోతల పథకం పనులను పునరుద్ధరించాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో రాయలసీమ ప్రజలు, రైతులతో కలిసి పెద్ద ఎత్తున ఉద్యమిస్తామని ఆయన హెచ్చరించారు. "శ్రీశైలం ప్రాజెక్టులో నీటి మట్టం 800 అడుగులకు పడిపోయినా రాయలసీమకు నీరందించే సామర్థ్యం ఈ ప్రాజెక్టుకు ఉంది. అటువంటి కీలకమైన పథకాన్ని రాజకీయాల కోసం పక్కన పెట్టడం క్షమించరాని నేరం అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ మంత్రి, ఎమ్మెల్సీ పొన్నపురెడ్డి రామసుబ్బారెడ్డి, మాజీ ఎమ్మెల్యేలు వై విశ్వేశ్వర్ రెడ్డి, కాటసాని రాంభూపాల్ రెడ్డి,శిల్పా చక్రపాణి రెడ్డి,శిల్పా రవి చంద్రకిషోర్ రెడ్డి,ఎమ్మెల్సీలు, కల్పలతా రెడ్డి,శివరామిరెడ్డి, జిల్లా అధ్యక్షుడు ఎస్వీ మోహన్ రెడ్డి,సమన్వయ కర్త డా"సుదీర్ రెడ్డి, వైసిపి నాయకులు, తదితరులు పాల్గొన్నారు.



# ఈనెలలోనే పేరూరు ప్రాజెక్టు పనులు ప్రారంభం

ఎమ్మెల్యే పరిటాల సునీత ..

**రాప్తాడు (తెలుగోడు), జనవరి 6:**
రాప్తాడు నియోజకవర్గ ప్రజలు, రైతుల చిరకాల స్వప్నమైన పేరూరు ప్రాజెక్టుకు నీరందించే పనులు ఈ నెలలోనే ప్రారంభిస్తున్నట్టు ఎమ్మెల్యే పరిటాల సునీత తెలిపారు. రాప్తాడు మండలం గంగులకుంటలో ఆమె పట్టాదారు పాసుపుస్తకాలు పంపిణీ చేశారు. మీ భూమి మీ హక్కు కార్యక్రమంలో భాగంగా రైతులకు రాజముద్రతో కూడిన పట్టాదారు పాసుపుస్తకాలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో రెవెన్యూ అధికారులు, స్థానిక మండల నాయకులు, కార్యకర్తలు, రైతులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. అంతకుముందు గంగులకుంట గ్రామంలో మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో రూ.13.05లక్షల సర్వశిక్ష అభియాన్ నిధులతో నిర్మించిన అదనపు తరగతి గదిని ఎంఈఓ, మండల అధికారులు, ఉపాధ్యాయులు, నాయకులతో కలిసి ప్రారంభించారు. అనంతరం మాజీ అంగన్వాడీ టీచర్ సరోజమ్మ 50మంది పాఠశాల విద్యార్థిని విద్యార్థులకు నోటు పుస్తకాలు, పెన్నులను ఎమ్మెల్యే చేతులమీదుగా పంపిణీ చేశారు. అనంతరం ఏర్పాటు చేసిన సభలో ఎమ్మెల్యే సునీత మాట్లాడుతూ గత వైసీపీ ప్రభుత్వంలో రీ సర్వే పేరుతో అస్తవ్యస్తం చేశారన్నారు. పట్టాదారు పాస్ పుస్తకాలు, హద్దు రాళ్లపై తన బొమ్మలు వేసుకునేందుకు చూపిన శ్రద్ధ.. భూ సమస్యల పరిష్కారంపై చూడలేదన్నారు.

## ప్యారిస్ లే గ్రాండ్ థియేటర్‌లో వారణాసి టీజర్ ప్రదర్శన




రాజమౌళి దర్శకత్వంలో మహేశ్ బాబు హీరోగా రానున్న చిత్రం 'వారణాసి' కోసం ప్రస్తుతం ప్రపంచవ్యాప్తంగా ఉన్న సినీ ప్రియులు ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు. ఈ చిత్రం తాజాగా సరికొత్త రికార్డును తన ఖాతాలో వేసుకుంది. జనవరి 5న ఈ సినిమా టైటిల్ టీజర్‌ను పారిస్‌లోని లే గ్రాండ్ రెక్స్ థియేటర్‌లో ప్రదర్శించారు. ఇంటర్నేషనల్ ఆడియన్స్ నుంచి ఆ వీడియోకు మంచి స్పందన వచ్చింది. ఈ విషయం తెలుపుతూ లే గ్రాండ్ రెక్స్ తన అధికారిక సోషల్ మీడియాలో పోస్ట్ పెట్టింది. దీంతో అక్కడ ప్రదర్శించిన తొలి భారతీయ సినిమా గ్లింప్స్‌గా 'వారణాసి' రికార్డు నెలకొల్పింది. ఇది ఇండియన్ సినిమాకు గొప్ప గుర్తింపు అని అభిమానులు భావిస్తున్నారు. గతంలో రజనీకాంత్ 'కబాలి', ప్రభాస్ 'బాహుబలి 2', 'సాహో' చిత్రాలను ఈ థియేటర్‌లో ప్రదర్శించారు. అయితే విడుదలకు ముందే భారీ స్థాయిలో గ్లింప్స్ లాంఛ్ ఈవెంట్ జరగడం ఇదే తొలిసారి కావడం విశేషం. యాక్షన్ అడ్వెంచర్ మూవీగా 'వారణాసి' సిద్ధమవుతోంది. ఇందులో మహేశ్‌బాబు 'రుద్ర' పాత్రలో నటిస్తోన్న విషయం తెలిసిందే. ఈ పవర్‌ఫుల్ పాత్ర కోసం ఆయన ప్రాచీన భారత యుద్ధ కళ కలరిపయట్టు నేర్చుకున్నారు. ఇందులో కొన్ని సన్నివేశాల్లో ఆయన రాముడిగానూ కనిపించనున్నారు. మందాకిని పాత్రలో ప్రియాంక చోప్రా, కుంభ పాత్రలో మలయాళ నటుడు పృథ్వీరాజ్ సుకుమారన్ నటిస్తున్నారు. ఐమ్యాక్స్ వెర్షన్‌లోనూ రూపొందుతున్న ఈ సినిమా 2027 వేసవిలో విడుదల కానుంది. ఈ చిత్రాన్ని 120 దేశాల్లో రిలీజ్ చేయాలని రాజమౌళి ప్లాన్ చేస్తున్నారు. ఈ చిత్రం 2027 ఏప్రిల్ 9న విడుదల కానున్నట్లు రెండు రోజులుగా ప్రచారం జరుగుతోంది. దీనిపై అధికారిక సమాచారం కోసం అభిమానులు ఎదురుచూస్తున్నారు.

## చిరు సినిమా టిక్కెట్ వేలం....రూ.1.11లక్షలకు సొంతం



చిరంజీవి హీరోగా అనిల్ రావిపూడి దర్శకత్వంలో తెరకెక్కిన చిత్రం 'మన శంకరవరప్రసాద్ గారు'. సంక్రాంతి కానుకగా జనవరి 12న ప్రేక్షకుల ముందుకు రానుంది. ఇప్పటికే కొన్ని ప్రాంతాల్లో ఆన్‌లైన్ టికెట్ బుకింగ్స్ ఓపెన్ చేయగా హాట్ కేకుల్లా అమ్ముడవుతున్నాయి. తాజాగా అమలాపురంలో ఈ సినిమా టికెట్‌ను ఒక అభిమాని వేలంపాటలో రూ.1.11లక్షలకు సొంతం చేసుకున్నారు. పట్టణంలోని వెంకటరమణ థియేటర్‌లో ఈ వేలంపాట జరగ్గా.. మెగా అభిమాని వెంకట సుబ్బారావు ఈ టికెట్‌ను దక్కించుకున్నారు.

చిరంజీవి సరసన నయనతార కనిపించనున్న ఈ సినిమాలో వెంకటేశ్ అతిథి పాత్రలో నటించారు. ఇప్పటికే విడుదలైన పాటలు, ప్రచార చిత్రాలు ఆకట్టుకోవడంతో సినిమాపై భారీ అంచనాలు నెలకొన్నాయి. దీని ప్రీరిలీజ్ ఈవెంట్ జనవరి 7న హైదరాబాద్‌లో నిర్వహించనున్నారు.


# తెలుగు తెరపై సంక్రాంతి సందడి



7న మూవీ ట్రైలర్ల విడుదలకు సన్నాహాలు

సంక్రాంతి సీజన్ వచ్చిందంటే టాలీవుడ్‌లో పోటీ మామూలుగా ఉండదు. ఈసారి ఆ పోటీ మరింత హాట్‌గా మారింది. మార్కెట్ ఉన్న స్టార్ హీరోలతో పాటు పరభాషా హీరోలు కూడా రంగంలోకి దిగుతుండటంతో థియేటర్లు సందడితో నిండబోతున్నాయి. జనవరి 9 నుంచి 14 మధ్య ఐదు భారీ సినిమాలు విడుదలకు సిద్ధమవుతుండగా, వాటి ప్రమోషన్లు కూడా అదే స్థాయిలో జోరుగా సాగుతున్నాయి. విజయ్, శివకార్తికేయన్ వంటి స్టార్ హీరోల సినిమాలు పక్క భాషల్లో విడుదలవుతుండగా, తెలుగులో 'ది రాజా సాబ్', 'మన శంకర వరప్రసాద్ గారు', 'భర్త మహాశయులకు విజ్ఞప్తి', 'అనగనగా ఒక రాజు', 'నారీ నారీ నడుమ మురారి' వంటి చిత్రాలు సంక్రాంతి బరిలో నిలిచాయి. ప్రేక్షకుల దృష్టిని ఆకర్షించేందుకు ట్రైలర్లు, సాంగ్స్, గ్రాండ్ ఈవెంట్స్‌తో మేకర్స్ గట్టి ఎ÷-లాన్ చేస్తున్నారు. ఈ క్రమంలో జనవరి 7వ తేదీ టాలీవుడ్ క్యాలెండర్‌లో ప్రత్యేక రోజుగా మారింది. ఒకే రోజున నాలుగు పెద్ద ఈవెంట్లు జరగనున్నాయి. ఇది ప్రస్తుతం ఇండస్ట్రీలో హాట్ టాపిక్‌గా మారింది. ప్రమోషన్లలో భాగంగా రెండు ట్రైలర్ లాంచ్ ఈవెంట్స్, ఒక భారీ ప్రీ రిలీజ్ ఈవెంట్, మరో ప్రమోషనల్ ఈవెంట్ ఒకే రోజున ఎ÷-లాన్ చేయడం ఆసక్తికరంగా మారింది. మెగాస్టార్ చిరంజీవి నటించిన 'మన శంకర వరప్రసాద్ గారు' చిత్రానికి జనవరి 7న హైదరాబాద్‌లో ఘనంగా ప్రీ రిలీజ్ ఈవెంట్ నిర్వహించనున్నట్లు చిత్ర బృందం ప్రకటించింది. దీనికి 'మెగా విక్టరీ ప్రీ రిలీజ్ ఈవెంట్' అనే టైటిల్ పెట్టారు. వేదిక వివరాలు ఇంకా వెల్లడించకపోయినా, ఈ కార్యక్రమంపై భారీ అంచనాలు నెలకొన్నాయి. అదే రోజు సాయంత్రం 4.05 గంటలకు రవితేజ హీరోగా నటించిన 'భర్త మహాశయులకు విజ్ఞప్తి' ట్రైలర్ లాంచ్ ఈవెంట్ జరగనుంది. అలాగే జనవరి 7 సాయంత్రం 6.04 గంటలకు నవీన్ పోలిశెట్టి నటించిన 'అనగనగా ఒక రాజు' ట్రైలర్ విడుదల కార్యక్రమం ప్లాన్ చేశారు. అంతేకాదు, ప్రభాస్ నటించిన 'ది రాజా సాబ్' సినిమా నుంచి కూడా అదే రోజు మరో ప్రమోషనల్ ఈవెంట్ ఉండొచ్చన్న ప్రచారం వినిపిస్తోంది. ఇలా ఒకే రోజున, అది కూడా కేవలం రెండు గంటల వ్యవధిలో రెండు ట్రైలర్ లాంచ్‌లు జరగడం, దానికి తోడు మెగా ప్రీ రిలీజ్ ఈవెంట్ ఉండటం ఇండస్ట్రీలో చర్చకు దారి తీస్తోంది. సంక్రాంతి బాక్సాఫీస్ పోటీలో ఎవరి వ్యూహం ఫలిస్తుందో, ఏ సినిమా జనాలను ఎక్కువగా ఆకట్టుకుంటుందో చూడాలి. జనవరి 7 తర్వాత టాలీవుడ్ హీట్ మరింత పెరగడం ఖాయమనే మాట వినిపిస్తోంది.

## నేనిప్పుడే పెళ్లి చేసుకోవడం లేదు




'అనగనగా ఒక రాజు'తో ఈ సంక్రాంతికి అలరించడానికి సిద్ధమయ్యారు నటి మీనాక్షి చౌదరి . నవీన్ పొలిశెట్టితో కలిసి ఆమె నటించిన ఈ చిత్రం జనవరి 14న విడుదల కానుంది. దీని ప్రచారంలో భాగంగా ఇచ్చిన ఇంటర్వ్యూలో మీనాక్షి తన పెళ్లంటూ వస్తోన్న రూమర్స్‌పై స్పందించారు. 'లక్కీ భాస్కర్' తర్వాత తల్లి పాత్రలు చేయడానికి మీకు ఆసక్తి లేదని చెప్పినట్లు వార్తలు వస్తున్నాయి.. నిజమేనా?' అనే ప్రశ్నకు ఆమె సమాధానమిచ్చారు. అసలు రూమర్స్ ఎలా సృష్టిస్తారో నాకు అర్థం కావట్లేదు. నేను అలాంటి కామెంట్స్ ఎక్కడా చేయలేదు. కథ, పాత్రకు ప్రాధాన్యమిస్తాను. కథ బాగుంటే ఎలాంటి పాత్రలోనైనా చేస్తాను. నేను పెళ్లి చేసుకోనున్నట్లు కూడా ఇటీవల ఎన్నో వార్తలు వచ్చాయి. అలాంటి రూమర్స్ విని నేను అలసిపోయాను. వాటిలో నిజం లేదు. నేను ఇప్పుడే పెళ్లి చేసుకోవడం లేదు' అని మీనాక్షి స్పష్టతనిచ్చారు. టాలీవుడ్ యంగ్ హీరోతో మీనాక్షి ప్రేమలో ఉన్నట్లు ఇటీవల జోరుగా ప్రచారం జరిగిన విషయం తెలిసిందే. కొన్ని రోజులుగా వీరిద్దరూ డేటింగ్‌లో ఉన్నారని త్వరలోనే పెళ్లి చేసుకోనున్నట్లు వార్తలు వచ్చాయి. ఇటీవల ఆమె టీమ్ ఈ రూమర్స్‌ను ఖండించినప్పటికీ ఇవి ఆగలేదు. ఇప్పుడు ఏకంగా మీనాక్షినే దీనిపై స్పష్టతనిచ్చి చెక్ పెట్టారు.

## ది రాజాసాబ్ సినిమా రన్‌టైమ్ 3గంటలైనే




మూడు గంటల రన్‌టైమ్. ప్రస్తుతం పాన్ ఇండియా కథలన్నీ కాస్త అటూ ఇటూగా ఇదే నిడివితో వస్తున్నాయి. ఈ విషయంలో అగ్ర కథానాయకుడు ప్రభాస్ ఓ అడుగు ముందున్నారు. 'బాహుబలి' తర్వాత ఆయన చేసిన సినిమాలన్నీ ఇలాగే అలరించాయి. ఇప్పుడు మారుతి దర్శకత్వంలో ఆయన నటించిన హారర్ ఫాంటసీ థ్రిల్లర్ 'ది రాజాసాబ్' కూడా అదే బాటలో పయనిస్తోంది. సంక్రాంతి కానుకగా జనవరి 9నఈ చిత్రం ప్రేక్షకుల ముందుకు రానుంది. ఇటీవల సెన్సార్ పూర్తి చేసుకున్న ఈ మూవీ రన్‌టైమ్ బయటకు వచ్చింది. 3 గంటలా 9 నిమిషాలతో ప్రేక్షకులను సరికొత్త ప్రపంచంలో 'ది రాజాసాబ్' అలరించనుంది. సినిమాలో తల నరికే సన్నివేశానికి మాత్రం సెన్సార్ కట్ చెప్పింది. జనవరి 9న ఈ చిత్రం విడుదల కానుండగా, ఒకరోజు ముందుగానే అంటే జనవరి 8న రాత్రి స్పెషల్ ప్రీమియర్‌లను ఏర్పాటు చేసేందుకు చిత్ర బృందం సన్నాహాలు చేస్తోంది. ఇప్పటికే ఇందుకు సంబంధించిన అనుమతుల కోసం రెండు తెలుగు రాష్ట్ర ప్రభుత్వాలకు దరఖాస్తు చేసుకుంది. తెలంగాణలో ఉదయం 4గంటల షోకు కూడా అనుమతి ఇవ్వాలని కోరింది. స్పెషల్ ప్రీమియర్ టికెట్ ధరను సింగిల్ స్క్రీన్‌లో రూ.800, మల్టీప్లెక్స్‌లలో రూ.1000 పెంచుకునేలా అనుమతి ఇవ్వాలని కోరింది. జనవరి 9న నుంచి 11 వరకూ సింగిల్ స్క్రీన్‌లో రూ.105 12 నుంచి 18వ తేదీ వరకూ రూ.62 మల్టీప్లెక్స్‌లో వరుస తేదీల్లో రూ.132, రూ.89 పెంచుకునేలా అనుమతి ఇవ్వాలని కోరింది.

## రొమాంటిక్ కామెడీ జానర్‌లో నటించాలని ఉంది



తనకు రొమాంటిక్ కామెడీ చిత్రాల్లో నటించాలనుందని నటి దీపికా పదుకొణె చెప్పారు. ఆమె పుట్టినరోజు సందర్భంగా కొంతమంది అభిమానులతో ముచ్చటించారు. రొమాంటిక్ కామెడీ చిత్రాల్లో నటించాలని ఉందని, కచ్చితంగా చేస్తాను. నాకు చాలా ఇష్టమైన జానర్‌లలో అదీ ఒకటి. ప్రేక్షకులు కూడా అలాంటి సినిమాలను ఇష్టపడతారు. నేను, నా టీమ్ కొన్నిరోజులుగా ఇలాంటి కథల కోసం వెతుకుతున్నాం. కానీ, ప్రస్తుతం ఈ రకమైన చిత్రాలకు మద్దతు ఇచ్చే నిర్మాతలు చాలా తక్కువ మంది ఉన్నారు. ఇవి రాసే రైటర్స్ కూడా తగ్గిపోయారని దీపిక అన్నారు. ఒకవేళ ఆ సినిమా చేస్తే.. అందులో హీరోగా ధురంధర్ (రణ్‌వీర్‌సింగ్) అయితే ఓకే అని సరదాగా బదులిచ్చారు.'ఓటీటీ వేదికగా అలాంటి చిత్రాల్లో నేను నటిస్తే మీరు బాధపడరు కదా?' అని దీపికా అభిమానులను అడిగారు. దీంతో త్వరలోనే ఈ స్టార్ హీరోయిన్ ఓటీటీ ఎంట్రీ ఇవ్వనున్నారా..? అంటూ వార్తలు మొదలయ్యాయి. చివరిగా దీపిక 'కల్కి 2898ఏడీ'లో సుమతిగా కనిపించి ఆకట్టుకున్నారు. ప్రస్తుతం షారుక్ సరసన 'కింగ్'లో నటిస్తున్నారు. అలాగే అల్లు అర్జున్ హీరోగా అట్లీ తెరకెక్కిస్తున్న ప్రాజెక్ట్‌లోనూ లీడ్ రోల్‌లో సందడి చేయనున్నారు.

Publisher and Owned by S.BABAJAN, Main Road, Nallamada, ANANTHAPUR, Andhrapradesh-515501. Printed At SUNDAY PRINTING PRESS, SVN Coliny, Gunturu... EDITOR- B.SHANKAR PRASAAD, PRGI No- APTEL/25/A2739 ..Cell No - 99634 96956, 73827 12780.